ప్రజాశక్తి

Vol. 5, no. 8

(Aug. 23, 1944)

బెజవాడ, 1944

Prajāśakti

Vol. 5, no. 8

(Aug. 23, 1944)

Bejavāḍa, 1944

Record no. 683

0-2-0

ప్రజాశక్తి

భారత కమ్యూనిస్టుపార్టీ, ఆంధ్రకమిటీ పత్రిక

సంపుటి 5 సంచిక 8	: సంపాదకవర్గం : మద్దుకూరి చంద్రశేఖరరావు (సం) కంభంపాటి సత్యనారాయణ	★	పుచ్చలపల్లి సుందరయ్య తమ్మల వెంకటరామయ్య చలసాని వాసుదేవరావు	బుధవారం 23-8-44



సంప్రతింపులు భగ్నం కాకూడదు

— పి. సి. జోషీ

మన దేశంయొక్క జాతీయోద్యమ చరిత్రలో గాంధీ-జిన్నాల సమావేశం ఒక మహత్తర ఘట్టం. యుద్ధం ప్రారంభమైన నాటినుండీ కాంగ్రెస్, ముస్లింలీగ్‌లు తమ వాంఛలను బ్రిటిష్ ప్రభుత్వంయెదుట పెడుతూవచ్చాయి. కాని, ప్రతిసారి బ్రిటిషుప్రభుత్వం వాటిని తృణీకరిస్తూ వచ్చింది. ఈ మహా సంస్థల నాయకులిద్దరూ యిప్పుడు సమావేశమవుతున్నారు. తమలో తాము ఒక ఏకాభిప్రాయానికి వచ్చి, బ్రిటిషు ప్రభుత్వంయొక్క మొండివిధానాన్ని అంతం చేయడానికి ఐక్యతను సాధించదలచుకున్నారు. బ్రిటిష్ పరిపాలక వర్గంవైపు నుండి తమదృష్టిని యిటు మరల్చారు. సోదరభావంతో యిద్దరూ చేతులు కలుపుతున్నారు. మన జాతీయోద్యమ చరిత్రలో యిదొక ప్రధానమైన మార్పు.

మనలో మనకు గల అనైక్యతను బ్రిటిషు ప్రభుత్వం యింతవరకూ ఉపయోగించుకొంటూ, అధికారాన్ని మనకు స్వాధీనం చేయకుండా నిరాకరిస్తూ వచ్చింది. ఇప్పుడా అనైక్యతను రూపుమాపి, సంఘీభావంతో రాజకీయ ప్రతిష్టంభనను అంతం చేయడానికి ప్రయత్నాలు ప్రారంభమయాయి.

దీనితో దేశమంతటా ఆశారేఖలు వ్యాపించాయి. మన ప్రధాన రాజకీయ సంస్థల నాయకులిద్దరూ కలుసుకోబోతున్నందుకు ప్రజలంతా సంతోషించుతున్నారు. ప్రతిష్టంభన యిక త్వరలోనే పరిష్కరింపబడగలదని ఆశతో ఎదురుచూస్తున్నారు. సంప్రదింపులు జయప్రదం అయితీరాలని ప్రతి వారూ వాంఛిస్తున్నారు.



ప్రజలందరితో బాటు కమ్యూనిస్టుపార్టీ కూడా గాంధీ-జిన్నాల మధ్య సంప్రదింపులు సఫలం కావాలని కోరుతూంది. ఇప్పుడు మా సంతోషం ఇంతా, అంతా అని చెప్పడానికి వీల్లేదు. గత రెండు సంవత్సరాలలోను ముస్లిం లీగన్లు తమ దృక్పధాన్ని కాంగ్రెసు అర్థం చేసుకోవడానికి నిరాకరిస్తూన్నట్లు భావిస్తూ వచ్చారు. అలాగే, కాంగ్రెసు వాదులు కూడా ముస్లింలీగ్‌కు ఐక్యత అవసరంలేదని అభిప్రాయపడుతూ వచ్చారు. అట్టి పరిస్థితుల్లో కమ్యూనిస్టుపార్టీ ఒక్కటే, కాంగ్రెసు-లీగ్ ఒడంబడిక తప్ప దేశానికి మరో మోక్షమార్గం లేదని ఎలుగెత్తి చాటింది. కాంగ్రెసు - లీగ్ ఐక్యత కొరకు దేశంలో మేము ఎడతెగని ప్రచారం చేశాం. ఇదేసరియైన పంథా అని జాతీయవాదుల్ని ఒప్పించడానికి మేము చేయగల కొద్దిపనీ చేశాం.

ఆటంకాలు

అయితే, కాంగ్రెసు - లీగ్ ఐక్యత ఒక్కటే మన దేశానికి మోక్షసాధనమని మేం గ్రహించినంతమాత్రంచేత, అట్టి ఐక్యత సాధించబడే ముందు మార్గమధ్యంలోవున్న ఆటంకాలను మేం నిర్లక్ష్యం చేయలేదు. గాంధీజీ, జనాబ్ జిన్నాలిద్దరూ కలుసుకొంటున్నారు; ఎలాగో అలా వారిద్దరూ యీ సమస్యను పరిష్కరించి తీరుతారు; అనే ఉపేక్షా భావంతో మేమెన్నడూ లేం.

ఇంతవరకూ కాంగ్రెసు, ముస్లింలీగ్ దూర దూరంగా ఉండడానికి కారణం, గాంధీజీకి జనాబ్ జిన్నా మీద, జనాబ్ జిన్నాకు గాంధీజీ మీద అనుమానా లుండడం మాత్రమే కాదు. ఇందుకు కారణం తెలుసుకోవాలంటే, బాగా లోతుగా యీ సమస్యను పరిశీలించాలి. దేశం అంతటా విరివిగా వ్యాపించిన జాతీయోద్యమంనుండి రెండు వేర్వేరు దృక్పధాలు బయల్దేరాయి. గాంధీజీ, జిన్నాలిద్దరూ యీదృక్పధాలకు ప్రాతినిధ్యం వహించారు. వీరిద్దరూ ఒకరినొకరు కలుసుకొనియుంటే ఈ క్రింది విధంగా వారు తమతమ దృక్పధాలను ప్రకటించి యుండేవారని మనం సులభంగా ఊహించుకోవచ్చు:

గాంధీజీ: నా అభిప్రాయంలో, భారతదేశం ఏక ఖండం. ఇది అందరి కళ్ళయెదుట స్పష్టంగా కనబడుతూంది. అయితే, ముస్లింలను బలవంతంగా భారతదేశంలో చేర్చియుంచడం నా అభిమతంకాదు. వారు తమ అభిప్రాయాన్ని ప్లెబిసైట్‌ద్వారా (సర్వజనాభిప్రాయం) ప్రకటించి, పాకిస్తాన్ తప్పకుండా కావాలని కోరుకుంటే, వారు దాన్ని పొందవచ్చు.

జనాబ్ జిన్నా: నా అభిప్రాయంలో, పాకిస్తాన్ ముస్లింప్రజల జన్మహక్కు. ఈవిషయం అందరికళ్ళయెదుట స్పష్టంగా కనపడుతూంది. ముస్లింలు తమ తమ జన్మభూములలో సర్వస్వతంత్రులుగా జీవించడానికి హక్కును కలిగియుండడమే పాకిస్తాన్. భారతదేశం ఏకఖండంగా ఉంటే, హిందువులు మెజారిటీలో ఉంటారు. కాబట్టి ముస్లింలను వారు అణచిపెట్టి యుంచుతారు.

ఈ విధంగా వారిద్దరి సంభాషణలలో ప్రతిష్టంభన యేర్పడవచ్చు.

ముస్లిం ప్లెబిసైట్

ఇంతేకాదు. కొందరు ముస్లింనాయకులు కొన్ని ముస్లింసంస్థలు, వ్యతిరేకిస్తూండడం వల్ల ప్లెబిసైట్ ఉండితీరాలని గాంధీజీ పట్టుపడతారనుకుందాం. అప్పుడు జిన్నా చెప్పే సమాధానం ఏమిటి? ప్లెబిసైట్ సూత్రాని కంగీకరించడంఅంటే అర్థం హిందువుల్లో ఉన్నధనికవర్గంముస్లిం ప్రజలజన్మహక్కును హరించడానికి అనేక మాయోపాయాలు పన్ని వారిలోవారికి చీలికలు కలిగించవచ్చు. అందువల్ల, ముస్లిం ప్రజలు మాత్రమే ప్లెబిసైట్‌లో పాల్గొనవలసి యుంటుందని జిన్నా పట్టుదలపడతాడు. అప్పుడు గాంధీజీ, అల్పసంఖ్యాకులుగాఉన్న హిందువులకు అన్యాయం జరగదా? తమ భవిష్యత్తును నిర్ణయించుకొనే అధికారం ముస్లింలకేగాని, హిందువులకు మాత్రం అక్కర్లేదా అని ప్రశ్నించవచ్చు.

ఈవిధంగా, జిన్నా తన ముస్లిం ప్రజల మెజారిటీ నిరుపయోగం చేయబడుతుందని భయపడతాడు. గాంధీజీ, అల్పసంఖ్యాకుల స్వేచ్ఛను మట్టిపాలు చేయవలసి వచ్చింది; అని బాధపడతాడు. ఒక్క గంటలోనే సంభాషణలు పూర్తి అవుతాయి. వీరిద్దరి సమావేశ ఫలితం కొరకు కొండంత ఆశతో ఎదురుచూస్తూన్న లక్షలాది (మిగతా 6 వ పేజీలో)

బుధవారం **ప్రజాశక్తి** 23-8-44

గాంధీజీ - వైస్రాయి ఉత్తర ప్రత్యుత్తరాలు

రాజకీయ ప్రతిష్టంభనం అంతంచేయడానికి గాంధీజీ 'న్యూస్‌క్రానికల్' పత్రికా విలేఖరి గెల్డరుద్వారా ప్రకటించిన సూచనలనే క్రిందటినెల 27వ తేదీన రాజప్రతినిధికి పంపారు. వాటి నాధారముగాగొని రాజకీయ ప్రతిష్టంభనం అంతం చేయుడానికి బ్రిటిష్ ప్రభుత్వం "స్నేహపూర్వకంగా చర్చ జరపాల"ని కోరారు.

గాంధీజీ గావించిన సూచనలను నిరాకరిస్తూ రాజప్రతినిధి గాంధీజీకి యీనెల 15వ తేదీన ప్రత్యుత్తరమిచ్చాడు. యుద్ధకాలంలో ప్రస్తుత రాజ్యాంగవిధానంలో మార్పులు యేవీ చేయడం సాధ్యంగాదనీ, తత్కారణంగా జాతీయప్రభుత్వం యేర్పర చాలనే గాంధీజీ ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదించదనీ వెల్లడించాడు. యుద్ధం ముగిసేవరకు బ్రిటిష్ ప్రభుత్వమూ, గవర్నరు జనరలూ అన్ని ప్రభుత్వాంగాలపై తమకున్న బాధ్యతలను వేటిని వదులుకోజాలమనితెల్పాడు. అంతేగాకుండా, ప్రస్తుత రాజ్యాంగచట్టానికి లోబడి యేర్పాటు చేయబడే తాత్కాలిక ప్రభుత్వంలోచేరి పని చేసేందుకు, దాని స్థాపనకు పూర్వమే నూతన రాజ్యాంగవిధానం ఏసూత్రాలపై నిర్ణయించబడాలనే విషయాన్నిగూర్చి హిందువులకు, మహమ్మదీయులకు, అన్ని ముఖ్యవర్గాలకు మధ్య ఒడంబడిక కుదరడం అవసరమని తెలియపర్చాడు.

గాంధీజీ సూచనలపై కాదన్నసదలో రాజకీయప్రతిష్టంభనం పరిష్కరించ దానికినిరాకరిస్తూ పాడినపాటనే రాజప్రతినిధికూడవల్లించాడు. రాజకీయ ప్రతిష్టంభనా పరిష్కారానికి పూనుకొని జాతీయప్రభుత్వాన్ని నెలకొల్పడమంటే భారతదేశంలో బ్రిటిష్ ప్రభుత్వాధికారానికి స్వస్తి అనేసంగతి ఆమెరీమురాకుబాగాతెలుసు. అందులో గాంధీజీ బైటకివచ్చి రాజకీయప్రతిష్టంభనం అంతంచేయడానికి కృషిచేస్తూండడంతో జాతీయంగాను, అంతర్జాతీయంగాను యేర్పడుచున్న ప్రజావత్తిడి, సమైకరణ ద్వారా తమ అధికారం అంతమయ్యేరోజులు సమీపిస్తున్నాయని గ్రహిస్తున్నారు. గాంధీ - జిన్నా సమావేశం జయప్రదంగాముగిసి జాతీయైక్యత సాధించబడితే, రాజకీయప్రతిష్టంభన కొనసాగించడం అసంభవమని కూడా తెలుసు. అందుచేతనే రాజప్రతినిధి గాంధీజీ గావించిన సూచనలను త్రోసిరాజనుచు కన్పరచినవైఖరి పట్టింకమాత్రమే గాని బ్రిటిష్‌ప్రభుత్వం యొక్క బలము యేమాత్రంకాదు. రాజకీయప్రతిష్టంభనమును కొనసాగిస్తూ తమ అధికారాన్ని భారతదేశంపై నిలబెట్టుకోడానికి బ్రిటిష్‌సామ్రాజ్య వాదులు చూపెడుతున్న మూర్ఖపుపట్టుదల మాత్రమేఇది. ఇది యెంతోకాలం సాగదు. భారతదేశంలో రాజకీయప్రతిష్టంభనం అంతంకావాలనే వాంఛ బ్రిటిష్ అమెరికన్ ప్రజల్లో రోజురోజు అభివృద్ధి అవుతోంది. గాంధీజీ ప్రతిష్టంభనా పరిష్కారానికి రాజప్రతినిధికిగావించిన సూచనలను రాజప్రతినిధి త్రోసివేయడంతో బ్రిటిష్, అమెరికన్ ప్రజా ఆందోళన మరింత తీవ్రమౌతుందిగాని తగ్గదు: ఆమెరీముకా నిజ స్వరూపం మరింత బహిర్గతమై బలహీనపడుతుంది. భారత స్వాతంత్ర్యంకోరే ప్రజాశక్తులు రాజకీయప్రతిష్టంభనా పరిష్కారానికి ఆమెరీముకాను పదచ్యుతి చేసేందుకు యింకా పట్టుదలతోను, దీక్షతోను పనిచేస్తాయి.

మనదేశంలో భారత ప్రజలం మనకర్తవ్యాన్ని నిర్వహించాలి. జాతీయైక్యతను సాధించడం ద్వారానే రాజకీయప్రతిష్టంభన అంతమవడం, జాతీయప్రభుత్వం సాధించడం సాధ్యమౌతుందని రోజురోజుకు స్పష్టమౌతోంది. ఈ సత్యాన్నే గాంధీజీ బాగా గ్రహించాడు. రాజప్రతినిధి తన సూచనలకు యిచ్చిన జవాబుమీద వ్యాఖ్యానంచేస్తూ "నలభైకోట్ల భారతీయులు బలవంతంగా బ్రిటిష్‌వారినుంచి అధికారాన్ని లాగుకునేటంత శక్తిని సంపాదించేవరకు బ్రిటిష్‌వారు అధికారం అప్పగించరని తేటతెల్లమయింది...... మేము (గాంధీజీ, జిన్నా) ఇద్దరమూ హృదయాలు విప్పి ఒక అంగీకారానికి వస్తే, వైస్రాయి లేఖలో ప్రదర్శింపబడిన వైఖరిని ప్రభుత్వం మార్చుకోవలసి వస్తుంది." అని తెల్పాడు. గాంధీజీ-జిన్నాల సమావేశం జయప్రదంగా ముగిసి జాతీయైక్యతను సాధించడంద్వారానే బ్రిటిషు ప్రభుత్వాన్ని వంచగల్గుతాము: జాతీయ ప్రభుత్వాన్ని నెలకొల్పి భారతదేశ స్వాతంత్ర్యాన్ని గడించగల్గుతాం. గాంధీజీ - జిన్నాల మధ్య జరగబోయే సమావేశం జయప్రదం కావడానికి తీవ్రకృషిచేస్తూ, అందుకు తగిన ప్రచారం ప్రజల్లో గావిస్తూ ప్రజాసమీకరణ చేయాలి. ఇదే మనందరి నేటి దేశభక్తిపూరితమైన కర్తవ్యం. గాంధీజీ—వైస్రాయి ఉత్తర ప్రత్యుత్తరాలవల్ల మనం నేర్చుకోవలసిన పాఠం యిదే.

★ యుద్ధ సమీక్ష

యూరప్ యుద్ధంలో నూతనఘట్టం

— కాపి మోహన్‌రావు

ఉత్తరఫ్రాన్సుతీరంలో మిత్ర సేనలుదిగిన నాటినుండి ప్రపంచంలోనిస్వాతంత్ర్యకాముకు లందరూ ఒకేకోరికనుకోరుతూవచ్చారు. మిత్ర సేనలదాడి నిజమయిన జయప్రదమయిన, రెండోరంగంకావాలనే ఆకోరిక. నేటికాకోరిక ఫలించింది. ఫ్రెంచి ప్రజల, గెరిల్లా సేనల తోడ్పాటుతో ఫ్రాన్సురంగం రెండోరంగస్థాయికివచ్చి, దిగ్విజయంగా సాగుతూంది.

13వ తేదీని మిత్ర సేనాధిపతులు, ఫ్రెంచి ప్రభుత్వ నాయకులు, ఫ్రెంచి దేశభక్తులకు సమరసందేశాన్ని పంపారు. "దాస్య విముక్తికి తరుణమాసన్నమయింది. ఎక్కడ కన బడ్డ జర్మనుల నక్కడ హతమార్చండి"..... అని శంఖంపూరించారు రెండురోజుల్లోనే. "దేశభక్తుల తిరుగుబాటు ఒక మహాదావానలంగా విజృంభిస్తూంది. దేశాన్నంతటిని ఆవరించేలాగుంద"ని పత్రికావిలేఖరులు ఆశ్చర్యపోయేలా చెలరేగాయి గెరిల్లా సేనలు. 15వ తేదీని మిత్ర సేనలు యూరప్‌యుద్ధంలో నూతనఘట్టాన్ని ప్రారంభించాయి — ఫ్రాన్సు దక్షిణ (మెడిటరేనియన్) తీరంలో ఉప్పెనగావిరిగి, కొత్తదండయాత్ర ప్రారంభించాయి, మార్సేల్సు, నీస్ రేవుపట్టణాలమధ్య వంద మైళ్ళ తీరానదిగి, జర్మన్‌రక్షణ సన్నాహాలను తుడిచివేశాయి. మాతృదేశ విముక్తికై ఉవ్విళ్లూరుతూన్న ఫ్రెంచిసేనలు ఈ దండయాత్రలో అగ్రదళాలుగ ముందుకుసాగాయి. ఉత్తరఫ్రాన్సు దండయాత్రకన్నా పెద్దఎత్తున దాడి ప్రారంభమయింది. తీరంమీద సేనలు దిగడంతోబాటు, జర్మన్ రక్షణశ్రేణులవెనుక భాగంలో విమానాల మీదుగా సైనికదళాలను దించాయి. ఇదివరకెన్నడూ కని, విని ఎరుగనంతగా. 14000 మందిని ఇలాదించాయి.

గెరిల్లాసేనలతిరుగుబాటుఫలితంగా జర్మన్లు ఈ దండయాత్రను అంతగా ప్రతిఘటించలేక పోతున్నారు. సునాయాసంగా మిత్రసేనలు 20 మైళ్ళలోపలికిచొచ్చుకుపోగలిగాయి. 500 చదరపుమైళ్ళకన్నా ఎక్కువ ప్రదేశంలో స్థావరంఏర్పరచుకొన్నాయి తూర్పున కాన్సు రేవుపట్టణానికి అన్నివైపుల కమ్ముకొని ఇతర ప్రదేశాలతో సంబంధంలేకుండా చేశాయి. పట్టణం శివారుల్లోకి ప్రవేశించాయి. మెడిటరేనియన్‌తీరానికి మణిపూసఅయినమార్సేల్సు రేవుపట్టణంమీదికి మూడుముఖాలుగ విజృంభిస్తున్నాయి. 12000 మందికి పైగా నాజీలను ఖైదీలుగా పట్టుకున్నారు.

మార్సేల్సు దాటి ముందుకుసాగితే రోన్‌మహానది ముఖద్వారం ఉంది. రోన్‌నది లోయల్లో ఫ్రెంచిగెరిల్లాలప్రాబల్యంఎక్కువ. వారిసహకారంతో ఉత్తరంగా విజృంభిస్తే, ఉత్తర ఫ్రాన్సులోనిమిత్ర సేనలతో చేతులుకలుపవచ్చు

పారిస్ పరిసరాల్లో

దక్షిణదిశను ఈ నూతన విజయాలు పరంపరలుగ లభిస్తూండే ఉత్తరాన మిత్ర సేనల దండయాత్ర కొత్త ఊరవడిలో కొనసాగుతూంది. ఫాలై రంగంలో మిత్ర సేనల మధ్య ఒక లక్ష జర్మన్ సైనికులు, 1200 టాంకులు ఇరుక్కుపోయాయి. తీవ్రంగా పోరాడి ఇందులో అధికభాగాన్ని జర్మన్లు ఇప్పటికి దక్కించుకోగలిగారు. మిగిలినదాన్ని మిత్ర సేనలు పూర్తిగా చుట్టుముట్టి హతమార్చుతున్నాయి. ఈవిజయంతోనార్మండీయుద్ధం విజయవంతంగా ముగిసింది యావత్ ఫ్రాన్సుకోసం యుద్ధంగా పరిణమించింది. ఫాలై రంగం నుంచి తప్పించుకున్న జర్మన్ దళాలు సీన్ నదివైపు పారిపోతున్నాయి. వీటిని వెంబడిస్తూ బ్రిటిష్, కనడా బలాలుకూడా సీన్ నదిని సమీపిస్తున్నాయి. పారిస్‌మీదుగా ప్రవహిస్తూ, జర్మన్ యుద్ధవ్యూహానికి ఒక ఆయువుపట్టులాఉంది ఈ మహానది.

ఇప్పుడీనదిపైకి మిత్ర సేనలు బహుముఖాలుగ సాగిపోతున్నాయి. సీన్‌ముఖద్వారానికి సమీపంగా, పడమరదిక్కునున్న బ్రోన్ మీదికి ఒకదళం నడుస్తూంది. ఇంకా దక్షిణాన డ్రూ, చార్ట్రిన్ నగరాలమీదగా మరి కొన్ని దళాలు విజృంభిస్తున్నాయి. మరి కొంత దక్షిణాన అర్లియాన్సునగరాన్నిపట్టుకొని, పారిస్‌కి దక్షిణంగా, సీన్‌మీదికి మిత్ర సేనలు సాగిపోతున్నాయి. డ్రూ, చార్ట్రిన్, అర్లియాన్సుల నుండి సాగుతూన్నదాడి పారిస్‌నగరంపైకి ఒకపెద్దఅడకత్తెరగామారుతోంది. నగరానికి వాయువ్య, పడమర, నైరుతిదిశల్లో మిత్ర సేనలు నగరానికి కనుచూపు మేరలోకి వచ్చాయి. అగ్రదళాలు నగరశివారుల్లో ఉన్నాయనికూడా కొన్నివార్తలు.

గెరిల్లాల విజృంభణ

మిత్ర సేనల ఫిరంగి గర్జనలు చెవులసోకే సరికి పారిస్‌లోని గెరిల్లాదళాలు సాయుధ తిరుగుబాటు ప్రారంభించాయి: ఫ్రెంచి పోలీసులు వారిపక్షంచేరారు. మిత్ర సేనల రాకకంతా సిద్ధంచేస్తున్నారు. నాలుగేళ్లకుపైగా అక్కడ తిష్ఠవేసిన జర్మన్ దాయదారి మూటముల్లె కట్టుకొని అప్పుడే కాలికి బుద్ధిచెప్పారు. ఇదేసమయంలో విచీలోకూడా గెరిల్లాలు విజృంభించారు. నగరంలోఅధికభాగం ఇప్పుడు వారి చేతుల్లోనేఉంది. అక్కడి విచీ దేశద్రోహులు చాల మంది పారిపోయారు. మార్సేల్సులోకూడా ఇదేకథ. ఇంకా అనేక జిల్లా కేంద్రాలను గెరిల్లాలు వశపరచుకొని, అక్కడ జర్మన్ దళాలను హతమార్చారు.

జర్మన్ పొలిమేరల్లో రెడార్మీ

ఇదేసమయంలో అటు రెడార్మీ అఖండ విజయాలను సాధిస్తూంది. మారియంపోల్ (లిథూనియాలోనిది)కి నైరుతిగా విజృంభించి రెడార్మీ తూర్పు ప్రష్యా సరిహద్దుపై అడుగుపెట్టింది. అక్కడికి 20 మైళ్ళ దూరంలో, తూర్పుప్రష్యాలోఉన్న ఒక ముఖ్య రైల్వే కేంద్రాన్ని సోవియట్ ఫిరంగులు గుండెపిండి చేస్తున్నాయి. జర్మన్ భూమిమీదనే నేడు నాజీ జర్మన్‌మూకల నెత్తురుటేరులు పారుతున్నాయి. ఉత్తరాన బాల్టిక్‌రంగంలో చిక్కుకొన్న నాజీమూకలస్థితి నానాటికి తీసికట్టవుతూంది. లాట్వియా, రీగాలమధ్య ఈమూకల్ని చీలగొట్టి హతమార్చే ప్రయత్నం జయప్రదంగా సాగుతూంది. వీటికీగతి తప్పించడానికి జర్మన్లు లిథూనియాలోని షావ్లిపట్టం భయంకరమైన ఎదురుదాడి సాగించారు. రెడార్మీ దానిని అణగగొట్టింది.

తూర్పుప్రష్యాకు దక్షిణాన పెట్టనికోటగా ఉన్నబీబ్రజానదిని రెడార్మీ దాటింది. తూర్పు ప్రష్యాకిటునుంచిప్రమాదం తీవ్రమయింది.

దక్షిణానవార్సాపైకి రెడార్మీతీవ్రదాడిప్రారంభించింది. వార్సానగరానికి తూర్పుభాగమైన ప్రాగాలో భయంకరమైన బాహాబాహియుద్ధాలు చెలరేగుతున్నాయి. ఇంకా దక్షిణాన సాండోమీర్జ్‌నగరంరెడార్మీవశమయింది. జర్మన్ నదిగడ్డనేసింహద్వారం అని పేరుపొందిన క్రాకో నగరానికిది రక్షణకోటలాంటిది.

జర్మనీ నదిగడ్డమీదికే—

శత్రువును తనకొంపలోనే నమారి చేయాలనే సూత్రంతో సాగుతూన్న మిత్ర రాజ్యాల యుద్ధ వ్యూహాన్ని రెడార్మీ ఉత్తేజకరంగా కొనసాగిస్తూంది. మిత్ర సేనలు కూడా ఇప్పుడీ స్థాయి నందుకుంటున్నాయి. దక్షిణఫ్రాన్సులో దండయాత్ర ప్రారంభించడంతో, ఆప్రక్కనే ఉన్న ఉత్తర ఇటలీలోని జర్మన్ సేనలకు వెనుకవైపునుంచి కొత్తప్రమాదం ఏర్పడింది. ఇటలీలో మిత్రసేనల తాకిడికి ఇదివరకే వెనక్కు వస్తున్న జర్మన్ సేనల కిప్పుడు అడకత్తెరలోని పోకగతి పట్టనుంది. ఈ పరిస్థితుల్లో ఇటలీలో మార్షల్‌టిటోకి, చర్చిల్‌కి, మిత్ర సేనాధిపతులకు మధ్య ఇటీవల జరిగిన సంప్రతింపులు గమనించ తగ్గవి. దక్షిణ ఫ్రాన్సులో లాగానే బాల్కన్ రంగంలో కూడా దండయాత్ర ప్రారంభించడం ఈ సంప్రతింపులఉద్దేశం అవవచ్చు. టర్కీ, అక్షరాజ్యాల నుండి తెగదెంపులు చేసుకోవడం, ఇందుకెంతో అనుకూల పరిస్థితులను కలిగించింది. యూరప్ దక్షిణభాగమంతటా దావానలం చెలరేగి నాజీ పిశాచిమూకల్ని జర్మన్ నదిగడ్డమీదకు వెంటతరమగల పరిస్థితు లేర్పడుతున్నాయి. 21-8-44.

(మిగతా మొదటికాలంలో)

కాంగ్రెసు - లీగుల విభిన్న దృక్పథాలు

(1వ పేజీ తరువాయి) ప్రజలు నిస్పృహ చెందుతారు. రెండుపక్షాలకు సమానంగా దుష్ఫలితాలు ఎదురౌతాయి.

కాబట్టి,గాంధీజీ,జిన్నాలిద్దరూ ఒకరికొకరు తమతమ దృక్పథాలను పరిష్కార మార్గాలను అంటిపెట్టుకొనివుంటే, ఒడంబడిక ఒక్కనాటికి కుదరదు.

ఇటీవల యిద్దరూ కొన్ని పత్రికా ప్రకటనలు చేశారు. వాటినిబట్టి, తాము సక్రమమైనవని భావించే పరిష్కార మార్గాలను విడిచిపెట్టదలచుకోనట్లు కనపడుతూంది. కాని, ఏదో ఒక అంగీకారానికిమాత్రం వచ్చి తీరుతామనే పట్టుదలకూడా స్పష్టంగా కనిపిస్తోంది.

ఎట్టి ఒడంబడిక ?

అయితే, అంగీకారానికి అవసరమైన మూలసూత్రాలు ఏవేవో చూదాం. ఒక అంశమాత్రం స్పష్టంగా కనపడుతోంది. రెండు ప్రధాన జాతీయసంస్థల నాయకులు నేడు సంప్రతింపులు చేస్తున్నారు. ఈ రెండుసంస్థల యొక్క సమాన ఆశయం, ప్రత్యేక ఆశయాలు ఆచరణలో సంతృప్తికరంగా నెరవేరాలి. అందుకవసరమైన ప్రణాళికను వారిద్దరూ కలసి తయారు చేయవలసియుంది.

కాంగ్రెసుయొక్క, ముస్లింలీగు యొక్క, సమానఆశయం ఏమిటి? ప్రతిష్టంభనను అంతమొనర్చి, భారతదేశ స్వాతంత్ర్యాన్ని గుంజుకోవడం. ముస్లింలీగుయొక్క ప్రత్యేక ఆశయం ఏమిటి? సంపూర్ణ స్వాతంత్ర్యం గలిగిన భారతదేశంలో పాకిస్తాన్ స్థాపన. కాంగ్రెసుయొక్క ఆశయం ఏమిటి? ఐక్య భారతదేశంలో అందరికీ సమానస్వాతంత్ర్యం.

ఈ రోజున దేశనాయకు లిద్దరూ కలుసుకొంటున్నారంటే పై ఆశయాలు సంప్రతింపులద్వారా నెరవేరడం సాధ్యమనే విషయాన్ని ఉభయులు అంగీకరించారన్నమాట.

కాని, భేదభావాలు లేవనుకోవడం పొరబాటు.

లీగ్ దేశభక్తుని మనోభావాలు

ముస్లింలీగర్లకుభారతదేశ స్వాతంత్ర్యంతో ఎట్టిప్రసక్తి లేదని ఎవరైనా ఆరోపణచేస్తే, అంతకంటె తనకు యెక్కువ అవమానం ఉండబోదని భావిస్తాడు లీగుసభ్యుడు.

భారతదేశంలో హిందువులు మాత్రమే రాజ్యం ఏలడం కాంగ్రెసువాదుల అభిప్రాయమని ఎవరైనా ఆరోపణచేస్తే, కాంగ్రెసువాదిదృష్టిలో అంతకంటె యెక్కువ అవమానం ఉండబోదు.

కాని, ఈ రోజున ముస్లింలీగర్లను గురించి కాంగ్రెసువాదులు, కాంగ్రెసువాదుల్ని గురించి ముస్లిం లీగర్లు. సరిగా ఈ అభిప్రాయాలనే కలిగియున్నారు:

ముస్లింలీగర్లు భారతదేశ స్వాతంత్ర్యాన్ని ఎందుకు కోరుతున్నారంటే, తాము తమ జన్మభూములలో అప్పుడే స్వేచ్ఛగా జీవించగలుగుతామని వారికి తెలుసు. తమతమ జన్మభూములకు సంపూర్ణ స్వాతంత్ర్యం లభించడమే పాకిస్తాన్. వెనుకబడియున్న తమను ఆర్థికంగాను, వైజ్ఞానికంగాను బ్రిటిషు ప్రభుత్వమే కాకుండా, తమకంటె ఎక్కువ అభివృద్ధి పొందిన హిందువులు కూడా యెలా అణచియుంచుకున్నారో వారు తమ నిత్యానుభవంలో చూస్తున్నారు. ఈ పెత్తనాన్ని విధ్వంసించాలని వారు కోరుతున్నారు. అంతేకాదు, బ్రిటిషువారు దేశం నుండి వెళ్ళిపోయిన తరువాత, రాజకీయంగా కూడ హిందువులు తమను అణచిపెట్టకూడదని కోరుతున్నారు. కనుకనే వారు భారతదేశ స్వాతంత్ర్యపోరాటంలో కలిసిరావడానికి ముందు పాకిస్తాన్ కోర్కెను అంగీకరించవలసిందని పట్టుబడుతున్నారు.

వారిదృష్టిలో యీకోర్కె ఎంతన్యాయమైనదంటే, స్వాతంత్ర్యాన్ని నిజంగా కోరే ఏ హిందువు దీన్ని నిరాకరించకూడదు. అలా నిరాకరించడమంటే అర్థం, బ్రిటిషు పెత్తనం పోయి దానిస్థానే హిందువుల పెత్తనం రావాలని అతడు కోరుతున్నాడన్న మాట.

కాంగ్రెసు దేశభక్తుని మనోభావాలు

దేశ స్వాతంత్ర్యం కొరకు పోరాటం ప్రారంభించిన సంస్థలలో కాంగ్రెసు మొట్టమొదటిది. అందువల్ల మొదటినుంచీ తన దృష్టిని బ్రిటిషు పరిపాలకుల మీదే సహజంగా కేంద్రీకరిస్తూ వచ్చింది. సస్యశ్యామలమైన మన మాతృదేశాన్ని అన్నివిధాల కొల్లగొట్టిన సామ్రాజ్యవాదుల్ని దేశంనుండి వెళ్ళగొట్టడానికి భారతదేశం అంతా ఏకఖండంగానిలబడి పోరాడటం కాంగ్రెసుదృక్పథం. ఎందువల్లనంటే, సామ్రాజ్యవాదులుభారతీయులందరినీ సమానంగాదోపిడీచేస్తున్నారు. (హిందువులు, ముస్లింలు, అనే భేదభావం లేకుండా -). మన దేశాన్ని మనమే పరిపాలించుకోవాలని కాంగ్రెసు మనలో దేశభక్తిని రగుల్కొల్పింది. భారతీయులు వెనుకబడియున్నారనీ, అందువల్ల స్వాతంత్ర్యం యిస్తే దాన్ని యెలా ఉపయోగించుకోవాలో వారికి తెలియదనీ, బ్రిటిష్ పరిపాలకవర్గం మన తండ్రులనాటి కాలంలో ఎలా దబాయించిందో కాంగ్రెసువాదికి తెలుసు మనరోజుల్లో, అనగా నేడు, సామ్రాజ్యవాదులు మనలో మనకు ఐక్యతలేదనీ, అందువల్ల స్వాతంత్ర్యం యిస్తే అంతర్యుద్ధాలు, రక్తప్రవాహం వచ్చి తీరుతాయని ఎలాదబాయిస్తున్నారో, కాంగ్రెసువాది ప్రత్యక్షంగా చూస్తున్నాడు. దేశీయులందరినీ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఏకతాటిమీద నడిపించి పోరాటం సాగించాలని తహతహలాడే కాంగ్రెసువాదికి, తనతోటి సోదరులమీద పెత్తనం చెలాయించాలనేకోరిక తనకు ఉన్నట్లు యితరులు ఎందుకుభావిస్తారో అర్థంకాదు. స్వాతంత్ర్యయోధులకట్టి దుర్బుద్ధి ఎప్పుడూ పుట్టదు. అటువంటప్పుడు తన్ను గురించి యింత నీచమైన అనుమానంకలిగిందంటే, అలా అనుమానించే వారు బ్రిటిష్ ప్రభుత్వ ఏజంట్లు అయివుండాలి. ఇది సామాన్య కాంగ్రెసువాది దృక్పథం. కాబట్టి, మొదట బ్రిటిష్ పరిపాలకుల పీడవదల్చుకొనినయెడల, అప్పుడు అందరం కలిసి సోదరభావంతో కలిసి మెలసి జీవించగల్గుతామనీ, మొదట బ్రహ్మరాక్షసిని భస్మీపటలం చేస్తే, తరువాత ఐకమత్యం, అన్యోన్యత, సహజంగానే ఏర్పడతాయనీ, అతని దృఢ విశ్వాసం.

ఇంతభేదం ఉంది, కాంగ్రెసువాదుదృక్పథానికీ, ముస్లింలీగ్ దృక్పథానికీ. ఉభయుల మధ్య ఏకీభావం కుదరడం ఎలా?

చారిత్రక విషయాలు

ఉభయపక్షాల మనోభావాలలోను ఇంతభేదం ఉండటానికి కారణం యేమో తెలుసుకోవాలంటే, మన జాతీయోద్యమ చరిత్రను జాగ్రత్తగా పరిశీలించాలి. ముస్లింలీగ్ స్థాపించబడ్డ కొంత కాలానికి, కాంగ్రెసు అవలంబించిన విధానాన్నే లీగ్‌కూడా అవలంబించ సాగింది. ముస్లింలీగ్ ముస్లింల కోర్కెలను ప్రకటించినప్పుడల్లా, కాంగ్రెసు కొంత వాదోపవాదాలు జరిపి, చివరకు ఆ కోర్కెలను అంగీకరిస్తూ వచ్చింది.

మొదటిరోజుల్లో కాంగ్రెసు, ముస్లింలీగ్ కూడా భారతీయులకు ఎక్కువ ఉద్యోగాలియ్యాలని ప్రభుత్వానికి విజ్ఞప్తులు పంపుతూ ఉండేవి. 1906లో కాంగ్రెసు "స్వయం పరిపాలన" యివ్వాలని తీర్మానించింది. (కలకత్తా సమావేశం) 1912లో ముస్లింలీగ్ గూడా అట్టి తీర్మానాన్నే గావించింది. (లక్నో సమావేశం.) 1929లో కాంగ్రెసు సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానాన్ని ఆమోదించింది (లాహోర్ సమావేశం.) ముస్లింలీగ్ కూడా 1937లో అట్టి తీర్మానాన్నే గావించింది (లక్నో సమావేశం). కాబట్టి, కాంగ్రెసు ఒక్కటే దేశభక్తియుతమైన సంస్థఅనీ, కాంగ్రెసు యిప్పుడెలాఉందో పూర్వంకూడా అలాగే ఉండేదనీ వాదిస్తూ, మరోవైపు ముస్లింలీగ్ సామ్రాజ్యవాదాన్ని అనుకూలించే సంస్థ అనీ అనుమానించే కాంగ్రెసు వాదులు పై చారిత్రక విషయాలను మనస్సులో ఉంచుకోవాలి. అన్న మేల్కొన్న తరువాత కొంతసేపటికి తమ్ముడుకూడా మేల్కొంటూ వచ్చాడు, అంతే! విపరీతార్థాలకు తావులేదు.

క్రమంగా దేశంలో జాతీయ చైతన్యం వృద్ధిచెందింది, బ్రిటిషు ప్రభుత్వం కొన్ని రాజ్యాంగ సంస్కరణల నీయవలసివచ్చింది. ముస్లింలీగ్ తనకోర్కెలను ప్రకటించింది. ముస్లింలకు ప్రత్యేకనియోజకవర్గాలు, ప్రత్యేక స్థానాలు ఉండాలని లీగు కోరింది. కాంగ్రెసు 1916లో యిందు కంగీకరించింది. (లక్నో ఒడంబడిక.) ముస్లిం సోదరులలో ఉన్న అనుమానాలను పోగొట్టి, వారిలో నమ్మకం కుదిర్చి, "స్వయం పరిపాలనా" సంపాదనకు కలిసి పనిచేయడానికే కాంగ్రెసు అలా అంగీకరించింది.

1927లో సైమన్ కమీషన్‌ను బహిష్కరించడానికి ముస్లింలీగ్ కాంగ్రెసుతో చేతులు కలిపింది. కాంగ్రెసు యాజమాన్యంక్రింద ప్రకటింపబడిన నెహ్రూ నివేదికలో బలమైన కేంద్రప్రభుత్వం ఉండడమవసరమని (వ్యవరి... [illegible]లో) నిరాకరించింది. [illegible] లీగ్‌కు ముక్కోలంతటను. [illegible] హిందువులే ... కేంద్ర ప్రభుత్వంలో పెత్తనం చెలాయిస్తారని లీగ్ [illegible] సాగింది. [illegible] ఓక కేంద్రప్రభుత్వం ఉండడం అవసరమని ముస్లింలీగ్ గుర్తించింది. రెసిడ్యుయరీ అధికారాలు మాత్రం (కేంద్ర[illegible]) రాష్ట్రప్రభుత్వాలకూ, [illegible] వేర్వేరుగా వారివారిలో ప్రత్యేక[illegible] అధికారాలు తప్ప మిగతా [illegible] అన్నిరాష్ట్రాలకుండాలనికోరింది. [illegible] దానికి కారణమేమంటే, కొన్నిరాష్ట్రాల్లో మెజారిటీ ముస్లింలది.


యుద్ధం ప్రకటింపబడ్డ తరువాత

1939లో యుద్ధం ప్రకటింపబడింది. [illegible] కారాన్ని హస్తగతం చేసుకునే [illegible] ఈ రెండు ప్రధాన సంస్థలను వెంటనే [illegible] ర్కొంది. బ్రిటిష్‌ప్రభుత్వం భారతదేశ స్వాతంత్ర్యాన్ని గుర్తించాలని కాంగ్రెసు కోరింది. పాకిస్తాన్ హక్కును అంగీకరించాలని ముస్లింలీగ్ కోరింది.

క్రిప్సు రాయబారాల ప్రారంభమైన రోజుల్లో కాంగ్రెసు వర్కింగ్ కమిటీ యీ క్రింది విధంగా తన వైఖరిని వెల్లడిచేసింది: "ఏభూభాగంలో నివసించే ప్రజల్నిగాని అభీష్టానికి విరుద్ధంగా ఇండియన్ యూనియన్‌లో చేరమని కాంగ్రెసు బలవంతం చేయదు. అలాంటిఆలోచన కాంగ్రెసుకు లేనే లేదు." దీని అర్థం, భారతదేశం అంతా ఏకఖండంగా ఉండడం కాంగ్రెసు అభీష్టమైనప్పటికీ, ముస్లింలు తమ కిష్టం లేకపోతే ఇండియన్ యూనియన్‌లో చేరకుండా ఉండవచ్చు.

ఆగస్టు 7వ తేదీని అఖిలభారత కాంగ్రెసు కమిటీయొక్కచరిత్రాత్మకసమావేశం బొంబాయిలో జరిగింది. అప్పుడామోదింపబడిన తీర్మానంలో యీ క్రింది విధంగా వుంది: "ఫెడరేషన్‌లో చేరబోవు భూభాగాలు ఎంత యెక్కువ స్వేచ్ఛను కోరుతాయో, అంత స్వేచ్ఛ యిచ్చుటకు యీ సమావేశం అంగీకరిస్తోంది. రెసిడ్యుయరీ అధికారాలు కూడా అట్టి భూభాగాలకే ఉంటాయి." తీర్మానం ప్యాసైనతరువాత గాంధీజీ జనాబ్ జిన్నాను కలుసుకోవలసియుంది. కాని, ప్రభుత్వం గాంధీజీని అరెస్టుచేసింది. ఈ తీర్మాన భాగం జిన్నాకు సంతృప్తికరంగా లేకపోయింది.

జైల్లోకూడా గాంధీజీ ముస్లింప్రజలు కోరే పాకిస్తాన్ హక్కును అంగీకరించాడు. ఆ ప్రణాళిక (రాజాజీ-గాంధీజీప్రణాళిక) ఇప్పుడు దేశీయులందరియెదుటఉంది. జిన్నా దానికివ్యతిరేకంగా బోలెడంతచెప్పారు. అయితే, ప్రణాళిక ప్రధానమైన విభజన (మిగతా 4వ పేజీలో)



'డాన్' (ముస్లింలీగ్ దినపత్రిక) నుండి

పాకిస్తాన్ అంటే భయపడవలసింది బ్రిటిష్ పరిపాలకవర్గమే!

సూత్రాన్ని అంగీకరిస్తున్నట్లు ఒప్పుకున్నాడు. ఎప్పుడు? ఎలా? అనే ప్రశ్నలు మాత్రం మిగిలివున్నాయి.

కాబట్టి, కాంగ్రెసు ఏవిధంగా "స్వయం పరిపాలన" దశనుండి సంపూర్ణస్వాతంత్ర్య దశవరకు తన ఆశయాన్ని అభివృద్ధి పరచుతూ వచ్చిందో, అదేవిధంగా ముస్లింలీగ్ ప్రత్యేకనియోజకవర్గాల దశ నుండి పాకిస్తాన్ దశవరకు తన ఆశయాన్ని అభివృద్ధిపరచుతూ వచ్చింది. కాంగ్రెసు ఆశయం యొక్క క్రమాభివృద్ధిలో యిదొకభాగం. దాని కెంత ప్రాధాన్యత ఉందో, దీనికి కూడ అంతే ప్రాధాన్యత ఉంది.

మన జాతీయచైతన్యం నానాటికి వృద్ధి పొందుతూవచ్చింది; అందువల్లనే మన ఆశయం కూడా సంపూర్ణ స్వాతంత్ర్యంవరకు వృద్ధి చెందింది. ఈ ఆశయాభివృద్ధితోబాటు మన ముస్లిం సోదరులకు కూడా తమ తమ జన్మభూములలో స్వతంత్రంగా జీవించాలనే వాంఛ వృద్ధి కావొచ్చింది.

తమ్ముడికి క్రమంగా "యుక్తవయస్సు వచ్చింది. పూర్వం మాదిరిగా ముస్లింలీగు నేడు కాంగ్రెసు యొక్క అడుగుజాడల్లో, నెమ్మదినెమ్మదిగా నడవడం మానుకుంది. దొమ్ము విరుచుకొని, ధైర్యంతో నడుస్తోంది. తన అన్న తనకివ్వే ప్రత్యేకహక్కుల కొరకు యెదురుచూడ్డం లేదు. న్యాయంగా తనకు రావలసిన సమాన హక్కులు కావాలంటుంది. భారతదేశ స్వాతంత్ర్యంకొరకు మన మెలా పెనగులాడుతున్నామో, అలాగే ముస్లింలు కూడా తమ తమ జన్మభూములలో సంపూర్ణ స్వాతంత్ర్యంకొరకు పెనగులాడుతున్నారు. పాకిస్తాన్ కోర్కె ఉత్పన్నమవుతే, భయపడవలసింది బ్రిటిషుపరిపాలకవర్గం. ఎందువల్లనంటే విప్లవశత్రువు వారు. మనంకాదు. అది మనకు ఆనందాన్ని కలిగించాలి; ఎందువల్లనంటే, మనవలెనే మన ముస్లింసోదరులు కూడా ఆత్మవిశ్వాసంతో తమ హక్కుల కొరకు ఎలుగెత్తి చాటుతున్నారు.

ముస్లింలీగ్ దేశభక్తియుతమైన సంస్థ కాదని కాంగ్రెసు ఇంతవరకూ వింటూవచ్చింది. ఎందువల్ల? ముస్లింప్రజలు యితరులతో సమానంగా అభివృద్ధి పొందలేదు. కాంగ్రెసు కోరే జాతీయవాంఛను ముస్లింలీగ్ అర్థంచేసుకొని అనుసరించడానికి కొంత వ్యవధి అవసరం. కాంగ్రెసు తనపట్ల న్యాయంగా ప్రవర్తించడంలేదని నేడు లీగ్ అనుమానిస్తోంది. కాంగ్రెసు ఒకవైపు బ్రిటిష్ప్రభుత్వం నుండి సంపూర్ణ స్వాతంత్ర్యం కోరుతూ, మరోవైపు అట్టి స్వాతంత్ర్యాన్నే తమకు యివ్వవలసి వచ్చేటప్పటికి వెనకడుగు వేస్తూన్నట్లు కనపడుతోంది. కాంగ్రెసువల్ల ముస్లింలీగ్ ఎందుకింత కఠినమైన దృక్పథాన్ని కలిగియుంది? ఎందువల్లనంటే, తన తమ్ముడు యుక్తవయస్కుడయినవాడని అన్నకు తెలియడానికి కొంత వ్యవధి పడుతుందన్నసంగతి మరచిపోతోంది.

ఇటీవలి కొంతకాలంనుంచి లీగ్ యొక్క న్యాయబద్ధమైన కోర్కెను కాంగ్రెసు అంగీకరించడానికి వెనుకాడుతూ వస్తూన్నది. ఇద్దరు సోదరులున్నారనుకుందాం. తమ పిత్రార్జితాన్ని పంచిపెట్టుకోకుండా దొంగ కొల్లగొట్టేడనుకుందాం. అప్పుడు అన్నదమ్ములు దాన్ని తిరిగి స్వాధీనపరచుకొనే పూర్వం కనిష్ఠ సోదరుడు గెల్చుకున్న ఆస్తిపాస్తులలో తనకు న్యాయంగారావలసిన వాటాను ముందుగానే నిర్ణయించమని కోరడం సహజం. కనిష్ఠసోదరుని కోర్కెను జ్యేష్ఠసోదరుడు తీర్చినప్పుడే, అన్నదమ్ములిద్దరూ ఏకమై శత్రువుని నాశనంచేసి, తమ ఉమ్మడి ఆస్తిని స్వాధీనంచేసుకొని, వాటాలు పంచుకోగలరు. కనిష్ఠసోదరుని కోర్కెను తీర్చడానికి వెనకాడుతూ, అతన్ని అదిపోస్తుంటే, అన్నయెడల అతనికి అనుమానాలు ఎక్కువై, ఆస్తి యావత్తు జ్యేష్ఠసోదరుడే మ్రింగడానికి ఆలోచనచేస్తున్నట్లు భావిస్తాడు.

మనం ప్రేమపాత్రులమైన సోదరులమై, ఒకరి యెడల మరొకరు న్యాయంగా ప్రవర్తింప నిశ్చయించుకొంటే, ఉమ్మడి ఆస్తిని ఇండాలుగాజేసి పంచుకోము. అన్నదమ్ములంతా కలసి సొత్తును యింకా ఎంతో అభివృద్ధిచేసుకుంటాం-అటువంటిచో విభజనం పాపభూయిష్టమనీ, అన్నదమ్ములకు అనవసరమైన దుర్వ్యయమవుతుందనీ జ్యేష్ఠ సోదరుడు కనిష్ఠసోదరునికి నీతి సూత్రాలు బోధిస్తే, ఏ కనిష్ఠసోదరుడు విశ్వసిస్తాడు?

ఈ రోజున కాంగ్రెస్, లీగ్ యెంత పరస్పరవిరుద్ధంగా ఉన్నాయో తేటతెల్లమవుతూనే వుంది. ఈ రెండుసంస్థలు కలిసి ప్రయాణం చేసే మార్గంలో ముందుపుట్టానికి చేరవలసిన మొక్కలు తరువాయి. సాంప్రదాయ సిద్ధమైన భావాలకు పూర్తిగా స్వస్తిచెప్పవలసిన అవశ్యకత యేర్పడ్డంచేత, సైమెట్టుకు పోవడమనేది కాంగ్రెసుకుగాని, లీగ్కుగాని చాలా కష్టమైన విషయమే. భారతదేశ భవిష్యత్తు అవసరమైన ఐక్యతమాత్రాన్ని భగ్నం చేయకుండా, దానికి కట్టుబడి, దానికనుగుణ్యంగా ముస్లింలకు సౌకర్యాలు కలిగించడానికి కాంగ్రెసు యెప్పుడూ సంసిద్ధమే. కాని యీ రోజున వారు విడిపోయే హక్కుకు కాంగ్రెస్ అంగీకరించాలని ఉన్నది.

ఈ కార్యభారంలో గాంధీజీ కృతకృత్యుడు కాకపోతే భారత జాతీయైక్యతకాదు రక్షింపబడేది? భారతస్వాతంత్ర్యం కొరకు జరగాల్సిన ఐక్యపోరాటం దీర్ఘంగా వాయిదావేయబడుతుంది. తన వాంఛాసిద్ధికై యెంత తీవ్రంగా ఆందోళనచేస్తే, అంత త్వరలో కాంగ్రెస్ తనకోర్కెను అంగీకరిస్తుందని లీగ్వర్గాల నమ్మకం. ఈనాడు ముస్లింలీగ్ కోరేది ఏవో కొన్ని సౌకర్యాలనుకాదు; ముస్లింలు అధిక సంఖ్యాకులుగా నున్న రాష్ట్రాలకు సంపూర్ణ స్వాతంత్ర్యం కోరుతూంది. యావత్ భారతదేశ సంపూర్ణ స్వాతంత్ర్యసిద్ధికై సాగించే తుదిపోరాటంలో చేరేముందు తన వాంఛను అంగీకరించాలని లీగ్ కోరుతూంది.

తను తీవ్రంగా ఆందోళనచేసినంతమాత్రాన గాంధీజీ పాకిస్తాన్విషయమై ఎక్కువ శ్రద్ధతో ఆలోచిస్తాడని జిన్నాగారు భావించగూడదు. పాకిస్తాన్ సిద్ధాంతం గాంధీజీ మూలసూత్రాలకే విరుద్ధమని జిన్నా గ్రహించాలి. అనప్పటికీ, గాంధీజీని ఒప్పించవలసిన బాధ్యత తనపై ఉన్నదనికూడా గ్రహించాలి. అలా చేయకపోతే, "అఖండ భారతదేశం" పై వేసెల్ యిస్తున్న ధర్మపన్నాలను జిన్నాగారు దిగమ్రింగి కూర్చోవాలి; పాకిస్తాన్ సిద్ధించనే సిద్ధించదు. కాగితంమీద మాత్రమే ఉండిపోతుంది.

సమిష్టి సిద్ధాంతాలు

గాంధీజీకి, జిన్నాగారికి మనం పంపే సత్సందేశాలవల్లనే కాంగ్రెస్ లీగులమధ్య ఐక్యత సిద్ధించదు. కాకపోతే ఐక్యతకొరకు మన ఆతాటాన్ని తెలియజేస్తుంది తప్ప మరొకటి కాదు. ఇటీవల గాంధీజీని, జిన్నాగారిని కలుసుకున్నవారందరు, ఐక్యతకొరకు యీ యిద్దరు నాయకులు తీవ్రమనస్కులై ఉన్నారని చెబుతున్నారు. త్వరలోనే వీరిద్దరిమధ్య సంప్రతింపులు ప్రారంభం కాబోతున్నాయి. ఆ సంప్రతింపుల్లో ఏది ప్రధానపాత్ర వహిస్తుంది? వీరిద్దరిమధ్యగల సిద్ధాంత సంఘర్షణ. ఎందువల్లనంటే, జిన్నా - గాంధీజీల హృదయాలలో సహృద్భావం లేకపోలేదు; వారి మెదడులలో మాత్రం పరస్పర విరుద్ధమైన సిద్ధాంతసంఘర్షణ కావలసినంత ఉంది.

కొన్ని పత్రికలు సూచిస్తున్నట్లు, ఐక్యత అనేది స్వల్పవిషయాలపై ఆధారపడి వుండదు. పాకిస్తాన్ విధానంలో చిన్నచిన్న వివరాలపై వచ్చే భేదాభిప్రాయాలను నాయకులు సులభంగా పోగొట్టుకుంటారు.

గాంధీ-జిన్నాల ముందున్న కార్యక్రమం, జాతీయైక్యతకొరకు, జాతీయ స్వాతంత్ర్యంకొరకు కొన్ని ప్రధానసూత్రాలను నిర్ధారణచేసి, వాటిని అమలుపరచడం; అంతేగాని, వివరాలతోగూడిన నిబంధనలు తయారుచేయడంకాదు. ఇదివరకున్న పాత అభిప్రాయాలను పూర్తిగా మార్చుకొని, సమిష్టిగా కొన్ని సూత్రాల నంగీకరిస్తేనే తప్ప, యిద్దరు నాయకులు జయప్రదంగా సమాధానం కుదుర్చుకోలేరు. ఈ సూత్రాలు భారతదేశంయొక్క దేశభక్తియుత సాంప్రదాయాలకు అనుగుణ్యంగాఉంది. కాంగ్రెస్-లీగ్ సంయుక్త ప్రతిఘటనకు పునాది అవుతాయి: పాకిస్తాన్ సూత్రంపై ఆధారపడిన కాంగ్రెస్-లీగ్ ఐక్యతద్వారానేతప్ప, యింకో విధంగా స్వాతంత్ర్యం సాధించడం అసాధ్యమని యిదివరకటికంటె ఇప్పుడు యెక్కువ స్పష్టంగా గాంధీజీ అంగీకరించేటట్లు జిన్నాగారు చేయగలరా? ఇప్పుడు స్వాతంత్ర్యం కోసం పోరాడేవారికే న్యాయం, విజయం లభిస్తుందనీ, కాంగ్రెసుఅంటే, జాతీయైక్యత మూర్తీభవించిన ఒక చిహ్నమనీ సాంప్రదాయకంగా కాంగ్రెస్వాదిలో ఒక నమ్మకం వస్తూంది.

కాంగ్రెస్-లీగ్ ఐక్యతద్వారా స్వాతంత్ర్యంకొరకు భారతీయులంతా కలసి పోరాడితేనేతప్ప ముస్లిముల న్యాయసమ్మతమైన కోర్కె యీడేరజాలదని గాంధీజీ జిన్నాకు ఇదివరకుకంటె విస్పష్టంగా గ్రహించేటట్లు నచ్చచెప్పగలరా? పాకిస్తాన్ సూత్రాన్ని అంగీకరించకపోవడంవల్ల కాంగ్రెస్ హిందూ సంస్థఅనీ, పాకిస్తాన్ తమకు తప్పక లభిస్తుందనే దృఢమైన నమ్మకం చిక్కందే కాంగ్రెసుతో కలిసి బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాడడం అంటే హిందువులు తమ నెత్తినయొక్క ఆధ దానికి వారితో కలిసిపోవడమేననీ, ముస్లింలీగ్ వర్గాలలో సాంప్రదాయకంగా వస్తూన్న నమ్మకం.

స్వేచ్ఛ, న్యాయం

ముందు స్వేచ్ఛ, తర్వాత ముస్లిములకు న్యాయం జరుగుతుందని కాంగ్రెసు; మొదట తమకు న్యాయంగా పాకిస్తాన్ సిద్ధిస్తే తర్వాతనే స్వేచ్ఛకొరకు ఆందోళన చేస్తామని ముస్లింలీగూ పొరపాటు అభిప్రాయాలు ప్రకటిస్తున్నాయి. కాంగ్రెసు తన స్వాతంత్ర్య భయాన్ని విస్పష్టం చేసినకొద్దీ స్వాతంత్ర్య పోరాటానికి యెక్కువ బలం చేకూరుతుందన్న విషయం కాంగ్రెసు యింకా గ్రహించలేదు.

భారత స్వాతంత్ర్యపోరాటంలో ముస్లింలీగ్ కూడా సంపూర్ణంగా పాల్గొంటున్న కొద్దీ, లీగ్ బలపడి, పాకిస్తాన్ ఆశయం సిద్ధిస్తుందని, దాని వ్యతిరేకశక్తులు బలహీనపడతాయని ముస్లింలీగ్ యింకావరకు గుర్తించలేదు. గాంధీజీని కలుసుకుంటానని జిన్నాగారు ప్రకటించడంవల్లనే పాకిస్తాన్కు బద్ధ విరోధులైన హిందూమహాసభవారు తక్కిన ప్రజలనుండి వేరైనారు.

పరిస్థితుల ఒత్తిడి

కాంగ్రెస్ తన సాంప్రదాయాల ననుసరించి తను యోచించిన పద్ధతి పోరాటాన్ని నడిపింది. కాని స్వాతంత్ర్యపోరాటంలో కాంగ్రెస్కు ఆశాభంగం కల్గింది. అందుచేతనే గాంధీజీ యీనాడు జిన్నాగారివైపు మొగ్గుతున్నారు. స్వాతంత్ర్య భారతదేశంలోనే పాకిస్తాన్ సాధ్యమవుతుందనీ, బ్రిటిష్ ప్రభుత్వ దయాధర్మంవల్ల లభించదనీ, తన పట్టిపట్టు వదలకుండా త్రిప్పుకున్నందువల్ల లీగ్కు లాభం కలుగదనీ జిన్నా గుర్తించడం వల్లనే గాంధీజీవైపు మొగ్గుతున్నారు.

రెండు సంస్థలయొక్క కోర్కెలను బ్రిటిష్ ప్రభుత్వం నిరాకరించిన తర్వాతనే, గాంధీజీ, జిన్నాగార్లు సమావేశమౌతున్నారు. కాంగ్రెస్ - లీగ్ ఐక్యతద్వారానేతప్ప, వేరే మార్గంద్వారా తమ ఆశయాలు నెరవేరవని ఉభయులు తెలుసుకొన్నారు. ప్రస్తుత పరిస్థితిలో గొప్ప లోపభూయిష్టమైన విషయం ఒకటున్నది. అదేమిటి? అవసరాన్నిబట్టి, పరిస్థితుల ఒత్తిడివల్ల మనదేశ భవిష్యత్తంతా తమ చేతులలో ఉన్న ఈ యిద్దరు మహానాయకులు ముందుకు కదులుతున్నారేగాని, పాకిస్తాన్ ముస్లిముల జన్మహక్కనీ, వారి న్యాయమైన కోర్కె అని గాంధీజీగాని; భారత స్వాతంత్ర్య పోరాటంలో తాము పూర్తిగా పాల్గొని తద్వారానే తమ పాకిస్తాన్ను సాధిద్దామనే దృఢవిశ్వాసంతో జిన్నాగారు గాని ముందుకుసాగడంలేదు.

ఇలా అనడంవల్ల జాతీయైక్యతకై యింతవరకు తీసుకొన్న చర్యలయొక్క ప్రాముఖ్యతను గుర్తించకపోవడంలేదు. మొదటివిషయం గాంధీజీ, జిన్నాగార్లు సుహృద్భావంతో ఒడంబడిక కుదుర్చుకోడానికి కలుసుకొనుట కంగీకరించడం; రెండవది లీగ్ కోర్కెను గుర్తించి, సంభాషణలకు పునాది నిర్మించడం.

అంతమాత్రానే, యిప్పటివరకు జరిగిన గొప్ప అభివృద్ధికర చర్యలను చూచి, యీ ఘటనల ప్రాముఖ్యతను ఉన్నదానికంటె యెక్కువ అంచనా వేయకూడదు. అలా చేయడమంటే, లేనిపోని ఆశలను మన మనస్సులలో కల్పించుకోవడం అవుతుంది. రాజీ సంభాషణలద్వారా దాటవేసిన ఇంకెన్నో అడ్డంకులను గమనించకపోవడం అవుతుంది.

"గ్రుడ్డిలో మెల్ల" దృక్పథం

గాంధీజీ యింకా తన "ఐక్యభారతదేశం" అనే సిద్ధాంతాన్ని పట్టుకుని కూర్చున్నారు. లీగ్ కోర్కెను గాంధీజీ అంగీకరించారు. కాని అది న్యాయబద్ధమైనదని విశ్వసించి ఆయన దాని నంగీకరించలేదు. రాజకీయ ప్రతిష్టంభన అంతంచేయడానికై ముస్లింలీగు సహకారం పొందడానికి అదొకటే మార్గమని ఆయన భావించడంచేత, బ్రిటిష్ నిరంకుశత్వంక్రింద దాస్యంకన్న పాకిస్తాన్ విధానమే గ్రుడ్డిలో

పాకిస్తాన్ వాంఛలో ప్రజాస్వామ్యసూత్రం ఇమిడివుంది

మెల్ల అని గాంధీజీ నమ్మడంవల్ల పాకిస్తాన్ సూత్రాన్ని ఆయన గుర్తించారు.

పాకిస్తాన్ను న్యాయమైన కోర్కెగా పరిగణించక, "గ్రుడ్డిలోమెల్ల" అనే దృక్పథంతో అంగీకరిస్తే, ముస్లింలకు యెంత తక్కువ అధికారమిస్తే అంత మంచిదనే మనోభావం తప్పనిసరిగా యేర్పడి తీరుతుంది. ఈ భావం యేర్పడ్డప్పుడు గాంధీజీ - జిన్నాల మధ్య సంభాషణలు జయప్రదంగా సాగనేరవు.

పాకిస్తాన్ ముస్లింలహక్కు, ఈదృష్టితో కాక, దయాధర్మం క్రింద పాకిస్తాన్ని అంగీకరించాలనుకుంటే జరిగేదేమిటి? వివరాలను చర్చించవలసిన సమయంలో, ముస్లింలకు వారి జన్మభూములను పొందేటట్లు చేయడంలో ఎలా తోడ్పడగలమా అనే సహాయకబుద్ధి, వారినిసంతృప్తిపరచడంలో ఇతరుల హక్కులకు భంగంరాకుండా ఎలా జాగ్రత్త పడదమా అనే భావమే ప్రధానంగా మనమలో మెదలుతూవుంటుంది.

కాంగ్రెసు మెజారిటీపార్టీ. అది తన కార్యభారమును అతిజాగ్రత్తతో నిర్వర్తించవలసి ఉంది. గాంధీజీపైనున్న బాధ్యత ఇంకా పెద్దది. లీగు అల్పసంఖ్యాకుల సంస్థ. అధిక సంఖ్యాకులవల్ల అనుమానాలు కలిగిఉండడం దీనికి సహజం. కాబట్టి లీగు తన వాంఛను విస్పష్టంచేస్తే చాలు. కాంగ్రెసు జాతీయ సంస్థల కన్నిటికి అన్న. అందువల్ల, లీగు వాంఛను చక్కగా అర్థంచేసుకొని, విశాల జాతీయవాంఛలో దీనినికూడా ముఖ్యాంశంగా చేయడం గాంధీజీ బాధ్యత. ఈవిధంగా కాంగ్రెసు లీగు ఒడంబడికకు పునాదివేయడం వారివిధి. జిన్నాగారికన్నా ఇంకా తీక్ష్ణంగా ఆలోచించవలసిన వని గాంధీజీది. భారత జాతీయైక్యమానికి ఒక కొత్తసంధాను వారాలోచించాలి. లీగును సంతృప్తిపరుస్తూ, కాంగ్రెసు-లీగు ఐక్యసంఘటనకు దారితీయగల నూతనమార్గాన్ని కనిపెట్టవలసిన బాధ్యత వారిది.

రాజాజీ ప్రతిపాదనను అంగీకరించడంతో గాంధీజీ చాలదూరం ముందుకు వచ్చారు. ఈ ప్రతిపాదన ముస్లింలకు స్వయంనిర్ణయాధికారాన్ని చేకూరుస్తుందని రాజాజీ అంటారు. అలాంటిదేమీ లేదనీ, రాజీ సంప్రదింపులకు ప్రాతిపదికమాత్రమే ఈ ప్రతిపాదన కలిగిస్తుందనీ, జిన్నా ఉచితంగా అంటున్నారు.

ప్రజాధికారాన్ని గుర్తించాలి

అయితే, రాజాజీ ప్రతిపాదన చేకూరుస్తున్నదేమిటి? పాకిస్తాన్ని కోరేహక్కు ముస్లింలకుందని మాత్రమే ఈ ప్రతిపాదన అంగీకరిస్తుంది; కాని, పాకిస్తాన్ని స్థాపించుకోగల జన్మహక్కును అంగీకరించడం లేదు. పాకిస్తాన్ని స్థాపించుకోవాలిఅంటే, ముందుగా వోటింగు మొదలయిన తంతు జరగాలని షరతులు పెడుతూంది. వోటు చేయగల హక్కు ఇచ్చినంతమాత్రాన స్వయం నిర్ణయాధికారం ఇవ్వడమవదు.

బ్రిటిష్ సామ్రాజ్యంలోనుంచి విడిపోవాలనుకుంటే, ముందుగా వోటింగు తీసుకోండి అని బ్రిటిష్ వారంటూవచ్చారనుకోండి. అప్పుడు కాంగ్రెసేమంటుంది? "ఆ వాగుడు కట్టిపెట్టండి. స్వాతంత్ర్యం మా జన్మహక్కుగా గుర్తించండి"-అని జవాబు చెబుతాం. ఎందువల్ల అలా అంటాం? భారత స్వాతంత్ర్యం మన జన్మహక్కు; వోటుకు పెట్టవలసిన విషయంకాదు. కాబట్టి అలాంటప్పుడు, ముస్లింల జన్మభూములకు స్వాతంత్ర్యం కావాలా వద్దా అన్న విషయం వోటుకు పెట్టాలని మనం ముస్లింలను ఏనోటితో అడగ్గలం? అలా అడిగినప్పుడు వారు తమ కవమానం జరిగిందని భావించడం సహజమే. స్వరాజ్యం మనందరికి ఎలా జన్మహక్కో, అలాగే పాకిస్తాన్ ముస్లింల జన్మహక్కు.

స్వయంనిర్ణయాధికారాన్ని అంగీకరించడం అంటే, వోటింగుహక్కును గుర్తించడం కాదు. ప్రజాధికారాన్ని గుర్తించి, ప్రజాస్వామ్య పద్ధతులపై దానిని అమలు జరిపే హక్కును అంగీకరించడమే స్వయంనిర్ణయాధికారాన్ని అంగీకరించడం.

స్వతంత్ర భారతదేశం అంటే, ఒకే కేంద్ర రాజ్యాంగ యంత్రంగల దేశం అనే ఊహను కాంగ్రెసు పూర్తిగా వదులుకోవాలి. సర్వ స్వతంత్రాధికారాలుగల రాజ్యాలు, తమ తమ అంగీకారంమీద ఏకమయిన సమాఖ్యయే (యూనియన్) స్వతంత్ర భారతదేశం అనే దృక్పథాన్ని అలవరుచుకోవాలి. తప్పదు. 'స్వయంనిర్ణయాధికారం మాకుకావాలి' అని ఎలుగెత్తి బ్రిటిషువారి నడిగింది కాంగ్రెసే. ఆసాంప్రదాయానికి అనుగుణ్యంగానే ముస్లింజాతులకు స్వయంనిర్ణయ సూత్రాన్ని అన్వయించేసి, స్వతంత్రభారతదేశ స్వరూపనిర్మాణానికి కాంగ్రెసిప్పుడు మార్గాలాలోచించాలి.

ముస్లింల స్వయంనిర్ణయాధికారాన్ని కాంగ్రెసు సూత్రప్రాయంగా మాత్రం అంగీకరించింది. ఇప్పుడీ అధికారాన్ని అన్వయింపచేయడానికి కూడా తోడ్పడుటకు ఇష్టపడాలి. అప్పుడే కాంగ్రెసు - లీగు ఐక్యత సిద్ధిస్తుంది. మన న్యాయబుద్ధిమీద ముస్లింలకు ప్రస్తుతం నమ్మకంలేదు. తమ జన్మభూములలో సర్వ స్వతంత్రాధికారాలు తమవే అనే హామీని వారు కోరుతున్నారు. ఇంకొకరు తమపై పెత్తనం చలాయిస్తారేమో అనే భయం; దానినుండి విముక్తి పొందుటకు సంపూర్ణ స్వాతంత్ర్యవాంఛను ఉద్ఘాటించడం-పాకిస్తాన్ వివాదంయొక్క అంతరార్థమిదే.

స్వయంనిర్ణయాధికారం కోసం భారత ప్రజల పోరాటమే కాంగ్రెసుమహాసంస్థకు పునాది. ఆ అధికారాన్ని సూత్రప్రాయంగా ముస్లింజాతుల కివ్వడానికి కాంగ్రెసీనాడు సిద్ధంగా ఉంది.

ఆచరణలో స్వయం నిర్ణయాధికారం అంటే — ప్రజాస్వామిక రాజ్యాంగాన్ని నిర్మించుకోవడం కోసం ప్రజల సంపూర్ణ అధికారాన్ని కాన్స్టిట్యుయన్టు అసెంబ్లి ద్వారా ఆచరణలో పెట్టటం అన్నమాట.

లీగ్కు మనం తోడ్పడాలి

పాకిస్తాన్ను స్థాపించుకొనే హక్కును మనమెవ్వరం నిరాకరించలేము. దీనిని స్థాపించుకోవడంలో లీగుకు మనం తోడ్పడాలి. ఈ పాకిస్తాన్ హక్కు సద్వినియోగం కావాలి; పాకిస్తాన్ ఒక ప్రజాస్వామిక రాజ్యంగా నిర్మాణంకావాలి; అందుకు లీగు ప్రజాస్వామిక పద్ధతుల నవలంబించాలి. లీగుకు మనం తోడ్పడేటప్పుడు ఈవిషయమై జాగ్రత్తపడవచ్చు, ఇదిఅవసరంకూడాను. ఎందువల్లనంటే స్వతంత్రరాజ్యాంగ నిర్మాణంలో ముస్లిం సోదరులకు తోడ్పడుతున్నామంటే, వారు మనతో అన్యోన్యంగా ఇరుగుపొరుగువారుగ ఉంటారనే నమ్మకం మనకుండాలి.

భారతస్వాతంత్ర్య వాంఛలోనే, పాకిస్తాన్ వాంఛ అంతర్లీనమైఉంది. అలాగే పాకిస్తాన్ వాంఛలో ప్రజాస్వామ్యసూత్రం ఇమిడిఉంది. కాంగ్రెసు - లీగ్ ఐక్యతను సాధించాలంటే కాంగ్రెసు, లీగ్ నాయకులీవిషయాలను క్రింది విధంగా స్పష్టంచేయాలి.

1. ఒకే భూభాగంలో ఒకే సంస్కృతి, ఒకే భాష, ఒకే ఆర్థిక జీవనంగల ముస్లింలు అధికసంఖ్యాకులుగా ఉన్నప్పుడు సర్వాధికారాలు గల రాజ్యాంగాలను నిర్మించుకోడానికి, ఎలాంటి షరతులు లేనిహక్కు వారికుందని అంగీకరించాలి. అంటే, లీగ్ నిబంధనావళిలో తెలుపబడిన "లీగ్ ఆశయా"న్ని న్యాయమైనదిగ గుర్తించాలి.

2. ఇలాంటి స్వతంత్ర ముస్లింరాజ్యాంగం కాన్స్టిట్యూయంట్ అసెంబ్లీ (ప్రజాప్రతినిధి పరిషత్తు) ద్వారానే నిర్మింపబడుతుందని ప్రకటించాలి. ముస్లిం మెజారిటీ ప్రాంతముగ నిర్ణయించబడిన ప్రతి ప్రదేశానికి ఒక కాన్స్టిట్యూయన్ట్ అసెంబ్లీని ఏర్పరచాలి. ఈ అసెంబ్లీని ఎన్నుకొనేటప్పుడు జరిగే ఓటింగు వయోజన ఓటింగ్ పద్ధతి ప్రకారం జరగాలి. ఈ ఓటింగు ఒక్క ముస్లింలకే గాకుండా, ఆప్రాంతంలో నివసించే ప్రజలందరికీ వర్తించాలి.

3. 'ఇండియన్ యూనియన్'తో తన సంబంధాన్ని ఈ అసెంబ్లీ మెజారిటీ ఓటును బట్టి నిర్ణయించాలి. సర్వస్వతంత్ర రాజ్యంగా ఉంటూ, కొన్ని ఒడంబడికలద్వారా యూనియన్తో పొత్తుకలిగి, అన్నదమ్ముల్లాగా ఉండడమో, లేక సమిష్టి ప్రయోజనాలకోసం యూనియన్లోనే చేరి, అందులో ఎంత యెక్కువ స్వపరిపాలనాధికారం సాధ్యమో, అంతా అనుభవించుతూ ఉండడమో - ఏదో ఒకటి అది నిర్ణయించుకోవాలి.

స్వయంనిర్ణయాధికారాన్ని ఈవిధంగా అమలు జరిపితేనే భారత స్వాతంత్ర్యోద్యమంలో పాకిస్తాన్ ఉద్యమం ఒక ముఖ్యాంశం కాగలదు: పాకిస్తాన్కు ప్రజాస్వామిక సూత్రాలు పునాదికావలెను. ప్రజాస్వామ్యం అంటే అధికసంఖ్యాకుల పెత్తనం అని ఇంతవరకు లీగ్ అంటూ వచ్చింది. కాని, వారి స్వాతంత్ర్యాన్ని, విడిపోయేహక్కును బేషరతుగా అంగీకరించి, ప్రజాస్వామిక సూత్రాలపై తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకోమని కోరిన వెనువెంటనే పరిస్థితులు పూర్తిగా మారిపోగలవు. వారూ మనమూ ఒకే కుటుంబంలో అన్నదమ్ముల్లాగ ఉండడమో, లేక ఇరుగుపొరుగు అన్నదమ్ముల్లాగ జీవించడమో సంభవిస్తుంది.

సూత్రప్రాయంగా చూచినా ఇది సక్రమమైన పరిష్కారమార్గం; యదార్థపరిస్థితులనుబట్టి చూచినా ఇది ఎంతో ఆచరణయోగ్యమైన సూచన.

ముస్లిం ప్రదేశాలు చాలవరకు కలసి ఉన్నాయి. అక్కడ ముస్లింలు అత్యధిక సంఖ్యాకులుగా ఉన్నారు. ఉదాహరణకు ఈ దిగువ ప్రదేశాల్లో మొత్తం జనాభాలో ముస్లిం జనాభా ఎంతుందో చూడండి.

సింధులో ముస్లిం జనాభా నూరింట 71 మంది; బెలూచిస్తాన్లో నూరింట 87½; సరిహద్దు రాష్ట్రంలో నూరింట 92. ఇక్కడ ప్రజలందరి ఓటు తీసుకోవలసిన అవసరమే లేదు. అవి ముస్లింల జన్మభూములు; వారికే అవి చెందాలి. ముస్లింలతోపాటు తమకు కూడా ఓటింగుహక్కు కావాలి. [illegible] మైనారిటీలు [illegible] అక్కడ [illegible] వీటిని [illegible].

పంజాబ్ సమస్య నెలా పరిష్కరించడం?

పంజాబు రాష్ట్ర మంతటి [illegible] కావాలంటున్నారని కడం. ఇది [illegible] మాత్రం [illegible] అధికారంకాదని. [illegible] నాక్రమించుకోవాలనే పేరాసే [illegible] అని తప్పుంది. ఒకే కేంద్ర [illegible] యంత్రాన్ని బ్రిటిష్పాలకులు [illegible] రద్దాలు. ఇకముందు స్వతంత్ర భారత [illegible] ఇది ఉండకూడదని జిన్నాగారు [illegible] ఈవాదన సబబుగా ఉంది. [illegible] ఆ బ్రిటిష్పాలకులే తెచ్చిపెట్టిన కృత్రిమ రాష్ట్ర పరిహద్దులను [illegible] అంగీకరించగలరు? ఆ పరిహద్దు [illegible] తంగా ఉండాలని ఎలా కోరగల [illegible]

పాకిస్తాన్అంటే ముస్లిం [illegible] లకు సర్వస్వతంత్రాధికార [illegible] అన్నవిషయాన్ని అంగీకరిస్తే, [illegible] పరిహద్దుల నిర్ణయం. లెక్కల [illegible] సంబంధించిన విషయంగా [illegible] మిగులుతుంది.

తాము అధికసంఖ్యాకులుగా ఉన్న [illegible] లను కోరగల హక్కు ముస్లిం [illegible] కాని, తదితర భూభాగాలలో ఒక్క [illegible] కానికయినా వాహించకూడదు.

పంజాబులో పడమర భాగం [illegible] జిల్లాల్లో ముస్లింలు నూరింట [illegible] 90 వరకు ఉన్నారు. అవి ముస్లిం [illegible] భూములు; ఇందులో ఎలాంటి [illegible] లేదు.

అలాగే, కాంగ్రా జిల్లాలో హిందు [illegible] నూరింట 93 గురున్నారు, ముస్లింలు [illegible] 5 గురు మాత్రమే. అంబాలా [illegible] హిందువులు నూరింట 66 మంది; [illegible] 28 మంది మాత్రమే. పైగా ఈ రెండు ప్రాంతాల్లోను ఎక్కువగా హిందూస్థానీ [illegible] వారు. తక్కినప్రాంతాల్లోలాగా పంజాబీ [illegible]. వీటిని పాకిస్తాన్లో చేర్చడానికి వీలులేదన్నది స్పష్టం.

ఇపుడున్న పంజాబు రాష్ట్రపు జనసంఖ్యలో నూటికి 27 గురు హిందువులు, 57 గురు ముస్లింలు, 13 గ్గురు శిక్కులు. [illegible] ముస్లింలు మెజారిటీగా వున్నారు. [illegible] లక్షల జనసంఖ్యగలిగిన అంబాలాడివిజన్లో హిందువులు మెజారిటీగా వున్నారు. [illegible] సంస్కృతి పంజాబువారి కంటె ఢిల్లీవారికి సమీపంగా వుంటుంది.

అంబాలా డివిజన్ను, కాంగ్రా ప్రాంతాన్ని మినహాయించితే, పంజాబు జనసంఖ్య యీ విధంగా వుంటుంది: నూటికి హిందువులు 16 గురు వుంటారు. ముస్లింలు 67 గురు వుంటారు. 15 గురు శిక్కులుంటారు. నిజంగా అప్పుడు దానిని ముస్లింల జన్మభూమిగా పరిగణించవచ్చు.

కాని యింతటితో పంజాబు సమస్య పరిష్కారం కాదు. సట్లెజ్ నదికి తూర్పుగా జలంధర్ డివిజన్ వుంది. పడమరగా అమృతసర్, గురుదాస్పూర్ జిల్లాలున్నాయి. వీటిని సాధారణంగా శిక్కుజిల్లాలని పిలుస్తారు. పాకిస్తాన్ పరిహద్దులను నిర్ణయించడంలో వీటివిషయమై పేచీ వస్తుంది. ఆ జిల్లాలలో జనసంఖ్య నూటికి యిలావుంది:

(తరువాయి 6 వ పేజిలో)

సిక్కులు భయపడ నవసరం లేదు

ఐక్య స్వతంత్ర బెంగాల్ వేరే ఒకటి ఏర్పడాలి

జిల్లాలు	ముస్లిములు	శిక్కులు	హిందువులు
హోషియార్పూర్	37	17	40
జలంధర్	45	26	18
లూధియానా	37	41	20
ఫిరోజ్‌పూర్	45	34	20
అమృతసర్	47	36	15
గురుదాస్‌పూర్	50	19	24

ఇప్పటికే ఒక సంగతి గుర్తించాలి. అంబాలా, కాంగ్రాలను అనుకుని వున్న హోషియార్పూర్ జిల్లాను మినహాయిస్తే తక్కినఅన్నిటిలోనూ హిందువులు చాలా మైనారిటీలో వున్నారు.

రెండోసంగతి ఏమంటే, శిక్కులు ఎచటా మెజారిటీలోలేరు బలమైన మైనారిటీగా మాత్రమే వున్నారు.

మూడోవిషయమేమంటే, గురుదాస్‌పూర్ మినహాయిస్తే ఎచటా ముస్లిములు కూడ మెజారిటీలోలేరు. ఆ ఒక్క జిల్లాలో మాత్రం నామమాత్రమైన మెజారిటీ (నూటికి 50.2) వుంది.

నాలుగోవిషయం, ఈ జిల్లాలలోవచ్చే చేపీ ఏమిటంటే ఏ కమ్యూనిటీకి కూడ పూర్తి మెజారిటీలేదు. ముస్లిములు బలమైన మెజారిటీ. తరువాత శిక్కులు వస్తారు.

ఈ జిల్లాలు ఏప్రాంతంలో కలుస్తాయి అనే విషయమై సార్వజనిక వోటింగు తీసికో వలసి వస్తుంది.

ఈ ప్రాంతాలు సాంప్రదాయసిద్ధంగా శిక్కుల జన్మభూమిగా ఎంచబడుతున్నాయి. ఇక్కడే శిక్కులు ఎక్కువగావున్నారు. కాని మెజారిటీ కాదు. ముస్లింలు 30 లక్షలున్నారు. సిక్కులు 20 లక్ష లున్నారు. ఇద్దరూ కలసి 50 లక్షలు. అందువేయీప్రాంతాన్ని శిక్కులకు, ముస్లింలకుకూడా జన్మభూమిగా పరిగణించ వలసి వుంటుంది.

సంస్కృతిని బట్టి, ఆర్థిక దృష్టినిబట్టి, భాషనుబట్టి, చూస్తే యీప్రాంతం పంజాబులో భాగంగా ఎంచవలసి వుంటుంది.

ఇందుకు ఒకటే పరిష్కారమార్గముంది. ముస్లిములకు, శిక్కులకు మధ్య ఒడంబడిక జరగాలి. దానిలో ముస్లిం మెజారిటీప్రభుత్వం, మైనారిటీల అస్తిత్వానికి భంగంకలిగించమని గ్యారంటీ చేయాలి. మైనారిటీల సంస్కృతిని కాపాడుతామని, పరిపాలనలో న్యాయమైన భాగం వారికి యిస్తామని గ్యారంటీచేయాలి.

జిన్నా అనేకసార్లు శిక్కులను తమ కోర్కెలు ఏమిటో తెలుపమని కోరాడు. అందువల్ల ఒడంబడిక జరిగితీరుతుందనడానికి సందేహంలేదు. ముస్లింలీగ్ శిక్కుల స్వయంనిర్ణయహక్కునుగుర్తించాలి. అలాగే శిక్కులు ముస్లింల స్వయనిర్ణయహక్కునుగుర్తించాలి. రెండు జాతుల ప్రజల సమ్మతిపై సంయుక్త పంజాబును నిర్మించడానికిపూనుకోవాలి. ముస్లిములు మెజారిటీగావున్నపంజాబుకు పాకిస్తాన్ లభించాలంటే, శిక్కులతో రాజీపడి తీరాలి. ఈ విషయం జిన్నా పూర్తిగా గ్రహించాడు.

శిక్కులు భయపడవలసిందేమీలేదు. వారెల్లప్పుడు కాంగ్రెసుకు అండగావున్నారు. పంజాబులోనూ, బయటా కూడ కాంగ్రెసు శిక్కులను బలపరుస్తుంది.

కాని దురదృష్టవశాత్తు, కమ్యూనిస్టులు మినహాయిస్తే ఇతరశిక్కునాయకులెవరూయీ సమస్యను యీ దృష్టితో చూడటంలేదు.

'అజాద్‌పంజాబు' నినాదం ఎందుకు ?

పంజాబులో, శిక్కులు గొప్ప చరిత్ర, సాంప్రదాయం కలిగినజాతి. కాని వచ్చిన చిక్కేమిటంటే, వారు ఎక్కడా మెజారిటీగా లేరు. కొన్ని జిల్లాలలో మైనారిటీగా వ్యాపించి వున్నారు. అక్కడక్కడ కొన్ని తాలూకాలలో మాత్రం మెజారిటీగా ఉన్నారు. అవి కూడ ఒకేప్రాంతంగా కలిసిలేవు. అందుచేత శిక్కుల జన్మభూమి అని వేరుగా నిర్వచించడం సాధ్యంకాదు.

కొందరు అకాలీ రాజకీయవేత్తలు తమ న్యాయమైన హక్కులను ఎలా కాపాడుకోవాలాఅని ఆలోచించకుండా 'అజాద్‌పంజాబ్' అనేస్కీము ఒకటి తయారుచేశారు.

కృత్రిమంగా ఒక ప్రాంతాన్ని విడదీసి, దానికి 'అజాద్ పంజాబ్' అని నామకరణ చేసి పెట్టారు.

ఈ విభజనలో వారు అంబాలా డివిజను, జలంధరు డివిజన్లను, అమృతసర్, గురుదాస్‌పూర్ జిల్లాలతో చేర్చారు. కొందరు లాహోరుకూడ చేర్చుతున్నారు.

పంజాబు సంగతి తెలియనివారు యీ స్కీములోవున్న రహస్యం అర్థంచేసికోలేరు. దీనివలన హిందువులకు, ముస్లింలకు కూడ ఘోరమైనఅన్యాయం జరుగుతుంది.

అంబాలా డివిజన్‌లోవున్న హిందూమెజారిటీ అజాద్‌పంజాబులో మైనారిటీగా మారుతుంది. తమవలె హిందుస్థానీ మాట్లాడే వారున్నప్రాంతంలో కలిసేఅవకాశం వారికి పోతుంది.

ముస్లిముల జన్మభూమిగా వున్నప్రాంతం ముక్కలు ముక్కలుగా తెగగొట్టబడుతుంది. సారంలేని భూమిగలప్రాంతాన్ని పాకిస్తాన్‌గా యిస్తామంటే.ముస్లింలీగ్ కోపంరావడంలో ఆశ్చర్యమేముంది?పంజాబులోకల్లా సారవంతమైన భూముల్ని, అభివృద్ధిచెందిన ప్రాంతాలను పాకిస్తాన్ నుంచి చీల్చివేస్తున్నారు. సంస్కృతిని బట్టి చూచినా, ఆర్థికంగా చూచినా, యివి తూర్పు పంజాబులోకంటె పశ్చిమ పంజాబుతోనే బాగా కలుస్తాయి. అంతేగాక, యీజిల్లా లన్నిటిలోనూ ముస్లిములే అధిక సంఖ్యాకులుగా వున్నారు. అంబాలా, కంగ్రా డివిజన్లలో మాత్రం ముస్లిములు మైనారిటీగా వున్నారు. ఇవి మినహాయించిచూస్తే, అజాద్ పంజాబులోని తక్కిన జిల్లాలలో ముస్లిములే అధికసంఖ్యాకులుగా వున్నారు. కాని ఏ కమ్యూనిటీకి మెజారిటీ లేదు. అందువల్లనే చిక్కు వస్తుంది. కాని ప్రజాస్వామిక పద్ధతిద్వారా యీ చిక్కును తొలగించవచ్చు. సార్వజనిక వోటింగు ద్వారా దీనిని నిర్ణయించవలసి వుంటుంది.

అజాద్ పంజాబులో జనసంఖ్య క్రింది విధంగా వుంటుంది :

లాహోరును కలిపితే : హిందువులు నూటికి 42 రు వుంటారు ముస్లిములు 37 రు వుంటారు. శిక్కులు 17.4 రు వుంటారు.

లాహోరును మినహాయించితే : హిందువులు నూటికి 44.9 వుంటారు. ముస్లిములు 34.9 వుంటారు. శిక్కులు 18.5 వుంటారు.

ఇపుడు సులభంగా అర్థమవుతుంది. అంబాలా డివిజనులో శిక్కులు నూటికి 5 గురు మాత్రమే వున్నారు. జలంధర్ డివిజనులో నూటికి 24 గురు వున్నారు. 'అజాద్ పంజాబు'స్కీమును ప్రవేశపెట్టి ఎంతచక్కని ఎత్తువేశారంటే హిందువులకుగాని,ముస్లింలకుగాని స్పష్టమైన మెజారిటీవుండదు. శిక్కులు కీలకస్థానంలో వుంటారు. అందరికంటే మైనారిటీగావున్న శిక్కుల చేతుల్లో నిర్ణయాధికారం వుంటుంది.

మాటలకేమైనా అర్థముంటే, ఇలాంటి స్కీము అజాద్ (స్వతంత్ర) పంజాబుస్కీము అనిపించుకోదు. పంజాబును చీల్చి, ముక్కలు చేసి, కృత్రిమంగా రాష్ట్రాన్ని నిర్మించడమవుతుంది. మంచి భూములన్నీ చేర్చి మైనారిటీగా వున్నశిక్కులు అటూ ఇటూ నాటకమాడుతూ పెత్తనం చేయడానికి వీలుగావుంటుంది.

శిక్కుల న్యాయమైన హక్కులు

పై స్కీమువేసిన అవకాశవాదులు ముస్లిములవైపు తిరిగి, "మీపాకిస్తాన్ మీరు తీసుకోవచ్చు" అంటున్నారు. హిందువులవైపు తిరిగి "మీరు గాభరాపడకోండి. అజాద్ పంజాబు హిందూస్తాన్‌లో ఒక రాష్ట్రంగా మాత్రమే వుంటుంది", అంటున్నారు. ఈ శిక్కు అవకాశవాదులు పంజాబుహిందువులలో వ్యాపించి వున్న పాకిస్తాన్ వ్యతిరేకతను వినియోగించుకొని, పెత్తనం తమచేతుల్లో వుండేలా ఒక రాష్ట్రాన్ని సృష్టించుకోడానికి ప్రయత్నించుతున్నారు.

విషాదకరమైన విషయం ఏమిటంటే, అజాద్ పంజాబ్ స్కీమును బలపరచే కొందరు శిక్కులు కూడ ప్రైవేటు సంభాషణలలో ఒకసంగతి అంగీకరించుతారు. సంయుక్త పంజాబువల్లనే ముస్లిములు, శిక్కుల ప్రయోజనాలు రక్షింపబడుతాయంటారు. చివరకు ఏదోవిధంగా శిక్కులు ముస్లింలీగ్‌తో ఒడంబడిక చేసికోక తప్పదని లోలోపల గుర్తించుతారు. కాని ఇలాంటి ఎత్తులద్వారానే జిన్నాను సరిగా ప్రవర్తించేలా చేయగలమని వాదించుతారు. ఎట్టి రాజీకి ఒప్పుకోక హడావిడి చేయడంవల్లనే జిన్నా తన పాకిస్తాన్‌ను గుర్తించునట్లు చేయగలిగాడంటారు. శిక్కుల కోర్కెలను జిన్నా గుర్తించునట్లు చేయడానికి కూడా మార్గం హిందువులసాయంతో పాకిస్తాన్‌ను తీవ్రంగా ఎదిరించి, అజాద్ పంజాబు డిమాండును పెట్టడమేనని వీరు వాదించుతారు.

ఎంతో దేశభక్తి సాంప్రదాయాలు కలిగిన అకాలీనాయకులు శిక్కుల హక్కులకోసమని ప్రజలపేరుతో నేడు ఈవిధంగా ఎత్తులు వేయడం ఎంతో విషాదకరం.

కాంగ్రెస్ - లీగ్‌లు కలిసి పంజాబు సమస్యను పరిష్కరించడానికి చేసేప్రయత్నాలను దేశభక్తియుతులైన అకాలీలంతా బలపరచి తీరుతారు. శిక్కుల న్యాయమైన కోర్కెలకు గ్యారంటీ పొందడానికి మార్గం అదే. శిక్కు ప్రజలు దేశభక్తిపరులు. వారు ఎల్లపుడు కాంగ్రెసును బలపరుస్తారు. శిక్కు రైతాంగంలో కమ్యూనిస్టులు పలుకుబడి కలిగి వున్నారు. వారు గాంధీ - జిన్నా ఒడంబడికను బలపరుస్తారు. నేడు అభివృద్ధినిరోధకుల కుట్రలకు తాళంవేస్తున్న కాంగ్రెసు అకాలీలు క్రమంగా ఇటువైపు తప్పక వస్తారు.

బెంగాలు - తూర్పు పాకిస్తాన్

భారతదేశంలో ఏ యితర రాష్ట్రంలోనూ లేనంతటి ఎక్కువ ఐక్యతబెంగాల్‌లో వుంది. బెంగాలీలంతా ఒకేజాతి. చాలా అభివృద్ధి చెందిన జాతికూడ. హిందూ - ముస్లిములలో భేదాభిప్రాయా లున్నప్పటికి, వారంతా తాము బెంగాలీలమని, ఒకేజాతివారమని, అనుకుంటారు. అందుచే ఐక్యబెంగాలే సహజమైన పరిష్కార మార్గమని వారు భావించుతారు. కాని, అభివృద్ధిలో హెచ్చుతగ్గు లుండడ వల్ల వారిమధ్యకూడ అనేకసందేహాలు, అనుమానాలు వున్నాయి.

ముస్లింలు మెజారిటీగా వున్నప్పటికీ ఆర్థికంగానూ, సంస్కృతిలోనూ వారు వెనుకబడివున్నారు. రైతాంగ ప్రజలు హిందువులు మైనారిటీ అయినప్పటికి, వారిలో హెచ్చుమంది పెట్టుబడిదారులు, భూస్వాములు, సంస్కృతి వల్లనూ, రాజకీయంగానూ బెంగాలులో పెత్తనం హిందువులదే. బెంగాలీ ముస్లింలు రాజకీయంగా వెనుకబడి వున్నారని బెంగాలీ హిందువులు ఎల్లపుడు అసంతృప్తి వెల్లడించుతారు. జాతీయోద్యమానికి వ్యతిరేకంగా బ్రిటిషువారితో కలుస్తున్నారని సందేహాలు కూడ కనబరుచుతారు హిందూజమీందారులు, పెట్టుబడిదారులు తమ్ము ఆర్థికంగా దోచుకొంటున్నారని ముస్లింలు అసహ్యతను వెల్లడించుతారు. బెంగాలు విభజన ఉద్యమకాలంనాటి నుంచి యీ విభేదాలను వినియోగించుకొని బ్రిటిషు ప్రభుత్వం బెంగాలు జాతీయోద్యమాన్ని చీల్చడానికి ప్రయత్నించుతూంది.

ఇప్పుడు బెంగాలులో ముస్లింలు తూర్పు జిల్లాలలో అధిక సంఖ్యాకులుగా ఉన్నారు. చాలా జిల్లాలలో వారిదే బలమైన మెజారిటీ. కొన్నిటిలో మాత్రం స్వల్పమెజారిటీ.

అస్సాములో సిల్హెటు జిల్లావుంది. అది తూర్పు బెంగాలు జిల్లాలకు అనుకునేవుంది. అచటిప్రజలు బెంగాలీలు. ముస్లిములే ఇక్కడ మెజారిటీగా వున్నారు. వారు సహజంగా బెంగాలులోనే వుండాలి. అస్సాములో కాదు. అంతా కలసి ఒకే భూభాగంగా ఉన్న ఈ ప్రాంతం బెంగాలీ ముస్లింలకు జన్మభూమి. ప్రత్యేకమైన స్వతంత్రప్రభుత్వాన్ని, అనగా పాకిస్తాన్‌ను, నిర్మించుకోడానికి వారికి హక్కువుంది.

అయితే ఎందుకు ముస్లింలు స్వయంనిర్ణయ హక్కును కోరుతున్నారో,అందుకేవారు హిందువులు మెజారిటీలోవున్న పశ్చిమ జిల్లాలను తూర్పు పాకిస్తాన్‌లో చేర్చమని కోరకూడదు. ఈ పశ్చిమ జిల్లాలలో ముస్లింలు మైనారిటీగా వున్నారు. బంకూరా జిల్లాలో నూటికి 5 గురు మాత్రమే ముస్లిములు. ఇరవై నాల్గు పరగణాల జిల్లాలో నూటికి 34 గురు ముస్లిములు. సరిహద్దుజిల్లా అయిన ఖుల్నాలో మాత్రం నూటికి 49½ ముస్లిములున్నారు.

కలకత్తా నగరం, కలకత్తా రేవు పశ్చిమ బెంగాలులోనే వుంది. నూటికి 26 గురు మాత్రమే యిక్కడ ముస్లిములు.

జూట్, ఇనుము, బొగ్గు వగైరా ముఖ్య పరిశ్రమలన్నీ యీ ప్రాంతంలోనే. అనగా, ఇరవైనాల్గు పరగణాలు, హౌరా, హూగ్లీ, బర్ద్వాన్ జిల్లాలలో వున్నాయి. భారతదేశంలో వున్న మొత్తం పరిశ్రమలలో నూటికి 30 వంతులు ఇచటే వున్నాయి. తూర్పు బెంగాలులో నూటికి 2.7 మాత్రమే వున్నాయి.

ఇపుడు కలకత్తాతో కలిసివున్న హిందూ బెంగాలే మొత్తం బెంగాలులో చాలా భాగ్యవంతమైన భాగంగా వుంది.

పశ్చిమ జిల్లాలలోని పరిశ్రమలు, కలకత్తా నగరం, కలకత్తారేవు-ఏటిపిటిసివేస్తే మిగిలే తూర్పు బెంగాలు చెదలుపట్టి కూల్లుపడి అంగవైకల్యం చెందినదిగా వుంటుంది; ముస్లిములు అంటున్నారంటే, తప్పేముంది? కాని, వారు బెంగాలు అంతటిలోనూ తాము మెజారిటీగా వున్నాముకాబట్టి తూర్పుపాకిస్తాన్‌లో పశ్చిమ బెంగాలును కూడా కలిపివేసుకుంటామని చెప్పడం న్యాయంకాదు. స్వతంత్రభారతదేశ యూనియన్‌లో సంయుక్త బెంగాలు ఒక భాగంగావుంటే, హిందువులపెత్తనంక్రింద వుండేకేంద్రప్రభుత్వం బెంగాలులోని హిందూ మైనారిటీని బలియమైనశక్తిగా చేయవచ్చునని బెంగాల్ ముస్లింలు భయపడవచ్చును. అవిధముగా మెజారిటీలోవున్న తమకు ఎలాంటి పెత్తనం లేకుండా పోతుందని అనుమానించవచ్చు. కాని బెంగాలంతా తూర్పు పాకిస్తాన్‌లోకి పోతే, పశ్చిమజిల్లాల హిందువులుకూడా ఇట్టి అభ్యంతరాన్నే లేవదీస్తారు.

అయితే తూర్పు పాకిస్తాన్ సమస్యను పరిష్కరించడం ఎలా? బెంగాలు రాజకీయంగా ఐక్యమై, ఆర్థికంగా బలోపేతమై ఉండడం బెంగాలువారికి క్షేమకరం; బెంగాలీ హిందువులకు, బెంగాలీ ముస్లిములకు—అంతే గాదు—యావత్ భారతదేశానికి క్షేమకరం. అయితే, ఇలా బెంగాలు రాజకీయంగాఐక్యమై వుంటూనే, బెంగాలు ముస్లిములు తమ జన్మభూమిలో స్వయంనిర్ణయ హక్కును పొందడం ఎలా?

కాంగ్రెస్-లీగ్ ఒడంబడిక ప్రాతిపదికపై ఈసమస్యను పరిష్కరించవచ్చు సిల్హెట్‌ను కలుపుకొని యావత్ బెంగాలూ, సంపూర్ణ అధికారంగల ఒక స్వతంత్ర రాజ్యాంగంగా, దాని స్వంత ప్రజాప్రతినిధి పరిషత్తు (కాన్‌స్టిట్యూయంట్ అసెంబ్లీ) ద్వారా ఏర్పడవచ్చు. అలా ఏర్పడేహక్కును కాంగ్రెసు—లీగ్ ఒడంబడిక గుర్తించాలి.

ఇది సాధ్యం కావాలంటే, స్వతంత్ర బెంగాల్ రాజ్యాంగంలో హిందువులు హృదయపూర్వకంగా చేరేటట్లు వారి సహోద్యను కాంగ్రెసు పొందాలి. మైనారిటీగావున్న హిందువుల న్యాయమైన హక్కుల నన్నిటినీ రక్షించుతానని లీగు గ్యారంటీ చేయాలి. ఇండియన్ యూనియన్‌తోను, పశ్చిమోత్తర పాకిస్తాన్‌తోను, ఐక్యస్వతంత్ర బెంగాల్ ఎట్టి సంబంధం పెట్టుకోవాలో, అవిషయాన్ని గుర్తించికూడా కాంగ్రెసు లీగులు ఒక నిర్ణయానికి రావాలి.

అప్పుడే బెంగాలు బెంగాలీ హిందువులకూ, బెంగాలీముస్లింలకూ ఒకే జన్మభూమి కాగలదు—హిందూ ముస్లిము ఉభయుల అభీష్టంపైన నిర్మింపబడిన ఐక్య బెంగాల్ రాజ్యాంగం ఆర్థిక సహకారం, పరస్పర సహాయం అనే సూత్రంమీద మిగతా హిందూదేశంతో సంబంధబాంధవ్యాలు పెట్టుకొని మెలగుతుంది.

బెంగాలులో మొత్తంమీద చూసుకుంటే 100 కి 55 మంది ముస్లిములున్నారు గనుకట్టి బెంగాలంతా పాకిస్తాన్‌లో చేరాలని కోరడం తమ హక్కుగా (కాంగ్రెసు - లీగు ఒడంబడిక లేకుండా.) లీగుకోరినట్లయితే, వెంటనే వచ్చే ఫలితం ఏమిటి? "లీగ్ ఒక్క పాకిస్తాన్‌నే కోరడంలేదు - పాకిస్తాన్‌ను విలబెట్టుకోడానికి హిందువుల భూములనుకూడా కోరుతూంది." అనే నిందకు లీగ్ గురికావలసి వస్తుంది. పూర్వం ఏ కొద్దిమందో హిందూ భూస్వాములు, హిందూ పెట్టుబడిదారులు తూర్పుబెంగాలులోని ముస్లిం ప్రజాసామాన్యాన్ని పీడించారు గనుకట్టి, మీరిక బెంగాల్ అంతా వదులుకోండి అని లీగ్ అడగకూడదు. భవిష్యత్తులో ఏర్పడనున్న పాకిస్తాన్‌లో హిందువులను దోచే అవకాశం ఉండరాదు.

ఐక్య ప్రజాస్వామ్య రాజ్యాంగం ఏర్పరచాలి

స్వతంత్ర బెంగాల్ ఐక్యబెంగాలుగా ఉండాలని నేడు బెంగాలీ హిందూ-ముస్లిం ఉభయులూ మనఃపూర్వకంగా కోరుతున్నారు.

"గాంధీజీ, జిన్నాలు ఒక ఒడంబడికకు వస్తే, బెంగాల్ సమస్యను పరిష్కరించడం ఏమంత కఠినంకాదు." అనే అభిప్రాయాన్ని లీగ్‌కౌన్సిల్ మీటింగులో ఎక్కువమంది బెంగాల్ లీగ్‌నాయకులు వెలిబుచ్చారు. శ్యామప్రసాద్ (బెంగాల్ హిందూమహాసభ నాయకుడు) బెంగాల్‌కాంగ్రెసును బుట్టలోవేసుకొందామని ప్రయత్నించుతున్నాడు. కాని, గాంధీ — జిన్నా ఒడంబడికకుదిరితే, కిరణశంకరరాయ్ (కాంగ్రెసు) ప్రభృతులు శ్యామప్రసాద్‌ను వదలిపెట్టి తమతో కలిసివస్తారని బెంగాల్ లీగ్‌నాయకులకుతెలుసు. బెంగాల్‌లో గాంధీజీ సూచనలకు సపోర్టు హెచ్చుతోందని కూడా వారికి తెలుసు.

కిరణశంకరరాయ్ గాంధీజీకి చేసిన విజ్ఞప్తిలో, బెంగాల్‌ను ఒంటరిగావిడిచి పెట్టాలని, పాకిస్తాన్‌లో చేర్పకూడదని, అంటున్నాడు. కావితర్వాత, బెంగాలులో హిందూవులకు ముస్లింములకు ఒడంబడిక వస్తుందనే అతని అభిప్రాయం. బెంగాల్ లీగ్ మంత్రివర్గం ఒకే ఒక పార్టీ మంత్రివర్గం. అందుచేత శ్యామప్రసాద్‌తో కలిసి తాను (కిరణశంకరరాయ్) పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా గందరగోళంచేస్తే, లీగు నెమ్మదిగా దిగివస్తుందని అతని అభిప్రాయం.

విషాదకరమైన విషయం ఏమిటంటే, బెంగాల్‌లో కాంగ్రెసు నాయకులూ, లీగ్ నాయకులూ ఇద్దరూకూడా, ఎదటిపక్షంయొక్క బలహీనతవల్ల ఐక్యత వస్తుందని తలుస్తున్నారు. లీగ్ బలహీనపడితే అది మనవద్దకు వస్తుందని కాంగ్రెసూ; కాంగ్రెసు బలహీనపడితే అది మనవద్దకు వస్తుందని లీగూ, తలుస్తున్నాయి. అయినప్పటికీ, ఇద్దరూ కొంచెం దెబ్బతిన్నాక ఇద్దరికీ అంగీకారమైన ఒడంబడిక సాధ్యం అని అనుకొంటున్నారు. ఈ దృక్పథం ఒకవిషయాన్ని స్పష్టపరుస్తోంది. ఏమిటది? బెంగాలీలందరూ ఒకేప్రజ. వారు ఒకే రాజ్యాంగానికి చెందాలి. బెంగాలంతా ఆ రాజ్యాంగంలో ఇమిడివుండాలి.

ఈక్రింది మూడుఅంశాలను గనుక కాంగ్రెసూ, లీగూ ఆమోదించినట్లయితే, ఐక్య బెంగాల్ రాజ్యాంగంలోని మతసమస్య శాశ్వతంగా పరిష్కరించబడుతుంది.

(1) జమీందారీ విధానాన్ని (పెర్మనెంటు సెటిల్‌మెంటు) రద్దుచేసి (ఇందుకు కాంగ్రెసు.లీగులు రెండూ ఇదివరకు అంగీకరించాయి). సంపూర్ణ ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని స్థాపించడం.

(2) స్వతంత్ర బెంగాల్ రాజ్యాంగం రష్యన్ పద్ధతిపై ఏర్పరచాలి. అంటే, దీనిలో రెండు శాసనసభలు ఉంటాయి. ముస్లిములు కోరే ప్రత్యేక నియోజకవర్గం ద్వారాగాని, సమిష్టి నియోజకవర్గం ద్వారాగాని, వయస్సు వచ్చినవారంతా క్రింది శాసనసభకు వోటు చేస్తారు. అవిధంగా క్రింది శాసనసభలో ముస్లిం మెజారిటీకి అవకాశం ఈయాలి. పై శాసనసభలో హిందూ మహమ్మదీయ ప్రతినిధులు సరిసమానంగా ఉండాలి.

(3) ఐక్యబెంగాలు రాజ్యాంగానికి, ఇతర ఇండియన్ యూనియన్‌కూ, పశ్చిమోత్తర పాకిస్తాన్‌కూ మధ్య స్నేహపూర్వకమైన ఆర్థిక సహకారం, పరస్పర సహాయమూ అనే సూత్రంమీద సంబంధ బాంధవ్యాలుండాలి.

ఇదొక్కటే శాస్త్రీయమైన, స్పష్టమైన, యోచనతో గూడిన, పరిష్కార మార్గం. మన జాతీయోద్యమానికి మూలపురుషులు బెంగాల్ హిందువులు. మన విజ్ఞాన వికాసాలకు పితామహులు బెంగాల్ హిందువులు. ముస్లిం రైతాంగం బెంగాలు జాతికంతకూ వెన్నెముక. అట్టి బెంగాల్ హిందువులు దృఢకాయులైన ముస్లిం రైతాంగంతో చేతులు కల్పాలంటే, పైనచెప్పిన దొక్కటే సరియైన మార్గం. మహాకవి బంకించంద్రుడు 1880 లో ఏ మహోత్కృష్టమైన ఐక్యబెంగాల్‌కై - ఏ సప్తకోటి బెంగాలు ప్రజకై - గానసుధారస మొలికించాడో, ఆ మహోత్కృష్టమైన ఐక్యబెంగాల్, పైవిధంగా హిందూ - ముస్లిములు కలిసిననాడే ఏర్పడుతుంది.

తాత్కాలిక ప్రభుత్వ సమస్య

బ్రిటిషు ప్రభుత్వంతో కాంగ్రెసు మాత్రమే ఒడంబడిక చేసుకునేటందుకు ప్రయత్నించినప్పుడు, జిన్నాకు పట్టుకున్న బాధ ఇది: "జాతీయప్రభుత్వం వస్తే పాకిస్తాన్ మాటేమిటి?" అందుచేత అతని వాదన ఇది: "పాకిస్తాన్ లేకండా జాతీయ ప్రభుత్వం అక్కర్లేదు."

కాని ఇపుడు జాతీయప్రభుత్వాన్ని సాధించడానికిగాను కాంగ్రెసు-లీగు ఐక్యత అవసరం. అందుకుగాను మొట్టమొదట పాకిస్తాన్ సమస్యను పరిశీలించుతున్నారు. అందుచే జనాబ్ జిన్నా వైపునుండి ఇపుడు ఎలాంటి ప్రశ్నలూరావు. జాతీయప్రభుత్వానికిఅతని సపోర్టు వుంటుంది.

లాయరైన జనాబ్ జిన్నా, జాతీయప్రభుత్వం ఎవరికి బాధ్యత కలిగివుంటుందని పదేపదే ప్రశ్నించుతూ వచ్చాడు. గాంధీజీ గెల్డర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో, జాతీయ ప్రభుత్వం శాసనసభకు బాధ్యతకల్గి యుంటుందని అన్నాడు.

కాంగ్రెసు ఇదివరకు సూచించిన ప్రణాళికను జిన్నా ఎలా అర్థం చేసికొన్నాడో చూదాం.

శాసనసభలో కాంగ్రెసు ప్రతినిధులు అధిక సంఖ్యాకంగా ఉంటారు. వాళ్ళదే పెత్తనం. అందుచే లీగు సభ్యుల్ని ప్రభుత్వ ఖైదీలుగా శాసనసభలో కూర్చుపెట్టడానికే, ఈ ప్రణాళిక ప్రయత్నం—అని జిన్నా భయపడ్డాడు. వాస్తవానికి శాసనసభకు బాధ్యత వహించే జాతీయ ప్రభుత్వాన్ని కాంగ్రెసు కోరుతున్నదంటే, అది నిరంకుశ సామ్రాజ్యవాదులపై దెబ్బగొట్టడానికే కోరుతోంది. అది కోరేది కాంగ్రెసు-లీగ్‌ల సంయుక్త ప్రభుత్వం. ఈ సంయుక్త ప్రభుత్వం సంయుక్త శాసనసభకే బాధ్యతగల్గి యుంటుంది.

జాతీయ ప్రభుత్వ నిర్మాణం ఎలావుండాలా అనేది ఒక పెద్ద ప్రశ్నకాదు. 100 కి 50 వంతుల కొత్తని లీగ్‌కు ప్రాతినిధ్యం ఇస్తుంది. [illegible] ఇతర సంస్థలుంటాయి. ఏపార్టీకి చెందని జాతీయులకు ప్రాతినిధ్యం ప్రతినిధులను కలుపుకొంటుంది.

పాకిస్తాన్ విషయంలోగనుక, [illegible] కోర్కెను సంతృప్తిపరచినట్లయితే, జాతీయ ప్రభుత్వానికి [illegible] సపోర్టుయిస్తారు, గాంధీజీ దానికి [illegible] అంగీకరించారు. జాతీయ ప్రభుత్వానికి [illegible] సపోర్టునుకూడా పొందడానికి ఆ ప్రణాళికతో అవసరమైతే సవరణలకు కూడా సిద్ధపడుతున్నారు. [illegible] అనే అర్థంవిని గనుక దాటినట్లయితే, [illegible] ప్రభుత్వ స్థాపనకు కాంగ్రెసు : లీగులు [illegible] ప్రారంభించవలసియుంటుంది.

ఒడంబడిక కుదిరితే-

1919—20 లోని ఖిలాఫత్ రోజుల [illegible] హిందూ ముస్లిం ఐక్యత ఒక స్వప్నంగా [illegible] ఉండిపోయింది. ముస్లింలు క్రమ క్రమంగా తమ అంతిమకోర్కె అయిన పాకిస్తాన్ వైపుకు కదులుకుంటూ కదులుతూ వచ్చారు. లీగ్ కోర్కెను కాంగ్రెసు అంగీకరించడంవల్ల, మన మెప్పుడూ, కలలోనైనా ఊహించని ఒక నూతన శకం ప్రారంభం కాబోతూంది.

అప్పుడు భారతీయ ముస్లింలకు ప్రపంచంలోకల్లా పెద్ద ముస్లిం రాజ్యాంగం ఏర్పడుతుంది. పశ్చిమోత్తర పాకిస్తాన్ (అంబాలా డివిజన్ తప్ప) యొక్క [illegible] 3 కోట్లు వుంటుంది. ప్రపంచంలోని ఇతర ముస్లిం రాజ్యాల జనాభా చూడండి, [illegible] 1 కోటి 80 లక్షలు; టర్కీ 1 కోటి [illegible] లక్షలు; ఈజిప్టు 1 కోటి 60 లక్షలు; అఫ్గనిస్తాన్ 1 కోటి; ఇరాక్ 35 లక్షలు. ముస్లింలు అధికసంఖ్యాకులుగా ఉండే ఐక్య బెంగాలు రాజ్యంలో 6 కోట్ల ప్రజలుంటారు. భారతదేశముస్లిములకు, ముస్లిం ప్రపంచంలో కల్లా అటువంటి కదల్పగల్గే పలుకుబడి ఏర్పడుతుంది.

పాకిస్తాన్‌ను అంగీకరించడంఅంటే, [illegible] ఇంతవరకూ పారంపర్యంగా భావిస్తూ వచ్చిన ఐక్య భారతదేశాన్ని తీవ్రమైనదెబ్బలకు గురిచేయాలికినమాటనిజమే. కాని [illegible] చేయడంవల్ల ఇండియాబలహీనపడదు, [illegible] బలపడుతుంది. మనకు వాయువ్య - [illegible] సరిహద్దులలో స్వతంత్రమైన బలిష్ఠ ముస్లిం రాజ్యాలు సంతృప్తితో నివసించుతుంటే, అవి మన దేశానికి మంచిరక్షణ అవుతాయి. [illegible] క్షేమాన్ని గుర్తుంచుకొనే అవి మనతో [illegible] మైన మైత్రిని కల్గియుంటాయి. మన దేశాన్ని [illegible] సంరక్షించుతా[illegible]. మన చరిత్రలో ఇదివరకెన్నడూ ఇలాంటి మంచి పొరుగువారిని, ఆత్మీయులైన సోదరులను, చూచియుండలేదు. వారిని మనంఎంతగా బలపరిచితే, మనక్షేమం అంతగా స్థిరపడుతుంది.

పాకిస్తాన్‌ను అంగీకరించటం, పాకిస్తాన్ ప్రాతిపదికపై కాంగ్రెసు - లీగుల మధ్య ఒడంబడిక జరగడం. అంటే, ప్రతిష్టంభనను భగ్నంచేయడంలో సగం విజయాన్ని సాధించడం అన్నమాట. గాంధీ-జిన్నా ఒడంబడిక కుదిరిందంటే అర్థం, మన ఇరుపక్షాల ఆశయసిద్ధి మన నాయకుల చేతులలోకే వచ్చిందన్నమాట. సామాన్యంగా మన ప్రజలందరిలోనూ అస్పష్టంగా ఐనప్పటికీ, సహజంగా వరసరాలలోను ఎక్కువున్న భావం ఇదే. అందుచేతనే, గాంధీ-జిన్నాల సమావేశ ఫలితానికై ప్రజలు గుండెలు బిగబట్టుకొని మరీ ఎదురుచూస్తున్నారు. ఎంతటి

(మిగతా 8 వ పేజీలో)

ప్రజల ఆరోగ్యం కాపాడ ★ కంకణంకట్టిన కార్మికులు

రాష్ట్ర మ్యునిసిపల్ కార్మికుల తృతీయ వార్షిక మహాసభ

"మానవసేవయే మహోత్కృష్టమైన సేవ. అట్టి మహోత్కృష్ట సేవ చేస్తున్న మ్యునిసిపల్ కార్మికులను ప్రజలు గుర్తించవలసి ఉంటుంది. ఈనాడు మీ మహాసభ తిలకించుటకు ప్రజలు వచ్చి కూర్చొనుటే, మీ యెడల వారి అభిమానాన్ని తెలియజేస్తుంది."—అంటూ ఏలూరు మ్యునిసిపల్ ఛైర్మన్ ధామెర్ల వెంకట్రావ్‌గారు మ్యునిసిపల్ కార్మికులను ప్రశంసించారు. ఊరికే ప్రశంసించుటగాదు. తను మ్యునిసిపాలిటీకి సంబంధించినంతవరకు కార్మికుల అవసరమైన కోర్కెలు తీర్చటానికి సిద్ధంగా వున్నామని హామీ నిచ్చారు.

అది ఆంధ్రరాష్ట్ర మ్యునిసిపల్ యూనియన్ అండ్ లోకల్‌బోర్డు ఎంప్లాయీస్ తృతీయ వార్షికోత్సవ సందర్భంలో జరిగిన బహిరంగ సభ. అనేకవర్గాల ప్రజలు ఆ సభకు వచ్చారు. ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కమీషనర్ వంటి పురప్రముఖులు విచ్చేశారు. మధ్యతరగతి ప్రజలు, కోటి కార్మికులు, సభకువచ్చి, వారి కార్యక్రమాన్ని జయప్రదం గావడానికి సహాయపడ్డారు.

ఇదొక పండుగ

ఈ నెల 12, 13వ తేదీలలో ఏలూరు పట్టణమంతా మ్యునిసిపల్ కార్మిక మహాసభ సందడితో నిండిపోయింది. ఆటల పోటీలు, ఊరేగింపు, మహాసభ, వైజ్ఞానిక ప్రదర్శనాలు, బుర్రకథ—ఇవన్నీ పట్టణప్రజల నాకర్షించాయి.

ఎందుకు ఆకర్షించవు? మ్యునిసిపల్ కార్మికులు మహాసభను ఒక పండుగలా జరిపారు. చూడండి. మ్యునిసిపల్ కార్మికుల పేట. ఏ యింటిమీద చూచినా ఎక్కడంచూ మీ దృష్టి నాకర్షించుతోంది. ఆ పేట గుమ్మంలో పచ్చని తోరణంతో ఒకగేటు. ఆగేటు సమీపంలో ఒక చిన్ని దేవాలయంలోనే ఆహ్వానసంఘ కార్యాలయం. "హరేరామ హరేకృష్ణ"లు తప్ప మరేమీ ఎరుగని ఆ దేవాలయపు గోడలమీద కొత్తగా సుత్తికొడవలి చిహ్నాలు వెలిశాయి. అల్లరిచేస్తున్న పిల్లల చిరునవ్వుల్లో, వంటశాలకు అదావిడిగా సీసు తెస్తున్న యువతుల ముఖాలలో, అతిశ్రద్ధగా ఉపన్యాసాలు వింటున్న పెద్దల శిరఃకంపనలో, ఇదొకపండగ అన్నభావం ద్యోతకమవుతోంది.

ఎవరీ మ్యునిసిపల్ కార్మికులు? సమాజంలో, దేశంలో, వారు నిర్వహించవలసిన పాత్రయేమిటి? మ్యునిసిపల్ కార్మికులు ముఖ్యంగా పారిశుద్ధ్య శాఖకు చెందిన కార్మికులు - నేడు నెరవేర్చవలసిన పనియేమిటి?

ఈనాడు మనదేశం ఎన్నో క్లిష్టసమస్యల నెదుర్కొనవలసి వస్తోంది. తిండి దొంగల స్వార్థఫలితంగా కరువురాకసి విలయతాండవం చేస్తోంది. ఈ కరువుకుతోడు, తిండిలేక మలమలమాడే ప్రజలపై కలరా, మశూచికం, మలేరియా మొదలైన అంటువ్యాధులు విజృంభించాయి. ఇలాంటిసమయంలో పట్టణ పారిశుద్ధ్యాన్ని వృద్ధిచేసి, ప్రజలజీవితావసరాలను ఉత్పత్తిచేసే కార్మికుల - ఇతర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటం ఎంతో అవసరం.

ఇంతటి మహత్తరబాధ్యతవున్న మ్యునిసిపల్ కార్మికునిజీవితం ఎంతో విషాదకరంగా వుంది.

మ్యునిసిపల్ కార్మికుని స్థితిగతులు

మ్యునిసిపల్ కార్మికుని జీతం 6 మొదలు 12 రూపాయల వరకూ ఉంది. ఇలాంటి స్వల్పవేతనం చాలక కార్మికులు విపరీత వడ్డీలకు అప్పులు చేయవలసి వుంటుంది. ఈ అప్పులు పెరగడమేగాని తీర్చడం ఉండదు. ఉదాహరణకు 1943 లో ఒక కార్మికుడు అప్పుచేసింది 8 రూపాయలు, అదిఈనాడు వదిరెట్లయింది. పురపాలక సంఘాలిచ్చే జీతాలు చాలక ఈ కార్మికులు కొందరు పొరుగిచ్చే మామూళ్ళకాశించి, తమకు తలకుమించినపని చేయడంకూడా కద్దు. సాధారణంగా ఒక్కమనిషి 35 దొడ్లను పరిశుభ్రం చేయగలడు. కాని నేడు 60-70 దొడ్లు పరిశుభ్రం చేయడంకూడా వుంది పోనీ ఈపరిశుభ్రం చేయడంలో నైనా ఆరోగ్యానికి భంగం కల్గించని వసతులున్నాయా అంటే అవీలేవు. దొడ్లలోని మలాన్ని తీసివేయడానికి తట్టలు పెంకులు, చీపుర్లేకాని మూతబకెట్లు, కర్రపార, కర్రచీపుర్లులేవు. చెప్పులు, చేతులకు గ్లౌస్‌లు. ముక్కుకు దుర్వాసనలేకుండా మెడిసిన్ గుడ్డాలుంటే, కార్మికుల ఆరోగ్యం ఇంత అధ్వాన్నంగా వుండదు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవలసిన పనివారల ఆరోగ్యమే చెడుతుంటే. ఇంక వారు చేయగల్గినదేమిటి? మ్యునిసిపల్ కార్మికులు క్షయ, మలేరియా, స్ఫోటకం, చివరకు కుష్టుకు గూడ గురిఅవుతున్నారంటే ఆశ్చర్యంలేదు. ఊళ్లో చెత్తా చెదారం అంతాతీసి, మలమూత్రాలను శుభ్రపరచి ఇంటికివచ్చి దుస్తులు మారుద్దామన్నా వేరేదుస్తులుండవు. కనీసం దుస్తులయినా ఇవ్వడంలేదు పురపాలకసంఘాలు. ఏ గుంటూరువంటి పట్టణాలు ఒకటిరెండు తప్పితే, మ్యునిసిపల్ కార్మికులకు ఇండ్లు కట్టించిన పురపాలకసంఘాలు సున్న. ఒకవేళ ఇళ్ళు కట్టించినా వాటికి నీటిసౌకర్యం, గాలి, వెలుతురు, దీపం సున్న. ఇక వారి ఆరోగ్యం ఎలా బాగుపడుతుంది. వారింకేం ప్రజల ఆరోగ్యాన్ని బాగుచేస్తారు?

13వ తేదీన వివిధప్రాంతాలనుంచివచ్చిన 50 మంది స్త్రీ, పురుష ప్రతినిధులను చర్చల విని, ఇదీ నేను చిత్రించుకొన్న మ్యునిసిపల్ కార్మికుని జీవితం.

రాజకీయచైతన్యం

ఇదివరకు పెద్దపెద్దఉపన్యాసాలిచ్చి ఉండకపోవచ్చు, పెద్దపెద్ద చదువులు చదవకపోవచ్చు. కాని ఆ కార్మికప్రతినిధులకు తమ సమస్యలు స్పష్టంగా తెలుసు. నేను మ్యునిసిపల్ కార్మికుల కష్టాలను గురించి ఊరికే మననం చేయడమేగాదు వారు చేసింది. తాముసాధించిన విజయాలను జూచి ఉప్పొంగారు. జాతీయ, అంతర్జాతీయ సమస్యలతో తమకు సంబంధం లేదని ఏ.పి.గా కూర్చోడం పనికిరాదనుకొన్నారు. కార్మికస్త్రీలు వైతం ఉపన్యాసవేదిక నెక్కి తీర్మానంపై మాటాడుతూంటే, వారి రాజకీయస్థాయి ఎంత హెచ్చిందో ఊహించుకోవచ్చు. వారి ఉపన్యాసాలవల్ల మ్యునిసిపల్ కార్మికుల ఉద్యమం ఆంధ్ర రాష్ట్ర కార్మికోద్యమంలో ఎంతటి ప్రముఖస్థానం సంపాదించిందో స్పష్టమయింది.

ఈనాడు రాష్ట్రసంఘంలో 4700 మంది సభ్యులున్నారు. 24 స్థానికసంఘాలు పనిచేస్తున్నాయి. ఇదివరకు కార్మికులలోవున్న రెల్లి, యానాది అనే కులకలహాలు తగ్గి ఐకమత్యం హెచ్చింది. మ్యునిసిపల్ కార్మికులు చేసిన ఆందోళన ఫలితంగా 10 రూపాయల కరువు భత్యం ప్రభుత్వం ప్రకటించింది. అది పురపాలక సంఘాలచేత ఇప్పించుకోవడమే ఇక మిగిలినపని. కో-ఆపరేటివ్ స్టోర్సు అందుబాటులోకి వచ్చాయి. చాలచోట్ల కంట్రోల్ రేటుకు బియ్యం లభించుతున్నాయి. గర్భిణీ స్త్రీలకు నెలపు సౌఖ్యం లభించింది. సిక్ లీవు 15 రోజులు గ్రాంటు చేయబడింది.

కాని ఇవన్నీ సర్వత్రా అనుభవంలోకి వచ్చాయని కాదు. కార్మికులంతా ఐక్యమైనచోట్లనే, చీలికలు లేనిచోట్లనే వీటిని అమలులో పెడుతున్నారు.

దేశరక్షణలో కార్మికుల పాత్ర

"ఈనాడు దేశరక్షణకు, ఫాసిస్టుముష్కరులను ఓడించుటకు, కార్మికులు చేస్తున్నకృషి చాలావుంది అటు సైనికులకు, ఇటు ప్రజలకు అవసరమైన వస్తువులను ఉత్పత్తి చేసి కార్మికవర్గం తన దేశభక్తిని చాటుతోంది. రైల్వే కార్మికులు రవాణా కిబ్బంది లేకుండా సర్వసరఫరాకు కృషిచేస్తున్నారు. బట్టల కార్మికులు ప్రజల కవసరమైన బట్టలధికంగా తయారుచేస్తున్నారు. రైతులధికంగాపండించి, కరువువాతబడ్డ ప్రజలకందించి తమదేశభక్తిని చాటుతున్నారు. మునిసిపల్ కార్మికులు దేశానికేంచేయగలరు? అనిమీరడగవచ్చు, వారిపైన మహత్తర బాధ్యతవుంది. కరువుతో మలమలమాడిపోతున్న ప్రజలకు అంటువ్యాధులు దాపురించాయి. వాటిని నిర్మూలించాడానికి పట్టణ, గ్రామపారిశుధ్యాన్ని హెచ్చుచేయడమే వారి దేశభక్తి" అని మహాసభ అధ్యక్షత వహించిన కార్మిక నాయకులు పోలెపెద్ది నరసింహమూర్తిగారు ఉపన్యసించారు.

ఈనాడు జాతీయైక్యతకు ముఖ్యత్వం ఏర్పడింది. ఇట్టి సుముఖత ఏర్పడటానికి కార్మికవర్గం ఎట్టి తీవ్రకృషిచేసిందో, ఐక్యతలేమి మూలవల్లనే ప్రపంచ మంతటా ప్రజలెలా జయించుతున్నారో, అభివృద్ధినిరోధకులెలా ఓడిపోతున్నారో అధ్యక్షులు తెలియపరిచారు.

ఫాసిస్టురాక్షస ప్రమాదాన్ని తప్పించి, నూతన ప్రపంచానికి పునాదులువేస్తున్న వీర రెడార్మీకి జోహారులర్పించుతూ; గాంధీ-జిన్నాగార్ల సంప్రతింపులు సఫలంకావాలని కోరుతూ; జాతీయైక్యత ఒక్కటే మనదేశవిముక్తికిమార్గమని నొక్కిచెప్పుతూ; ఇటీవల కాంగ్రెసువర్కర్ల సభల నిషేధాలను ఖండించుతూ; రాజకీయ నాయకులను విడుదల చేయాలనికోరుతూ; ఇటీవల చిట్టివలస, విశాఖపట్టణాలలో కార్మిక నాయకులను అరెస్టుచేయుటను ఖండించుతూ, తీర్మానాలు చేయబడ్డాయి. ఇంకా కార్మికుల ఇబ్బందులకు సంబంధించిన తీర్మానాలెన్నో ఆమోదించబడ్డాయి.

వైజ్ఞానిక ప్రదర్శనలలోను, ఆటల పోటీలలోను గెలుపొందినవారికి బహుమతులిస్తూ మ్యునిసిపల్ ఛైర్మన్‌గారు, "ఈ సభ ఇంత జయప్రదంగా జరపడం ఏలూరు మ్యునిసిపల్ వర్కర్లేగాక, అందరూ గర్వించదగిన విషయం" అని అన్నారు. ఇలాంటి సానుభూతి ఉండబట్టే, మహాసభకు 1200 మంది, రెండురోజుల వైజ్ఞానిక ప్రదర్శనాలకు 6 వేలమంది ప్రజలువచ్చి ఆదరించారు. ఆ రెండు రోజుల మహాసభ కార్యకలాపం, సందడీ ఏలూరు పౌరులను ఆలోచించేటట్టు చేసింది. "వీరు మనఆరోగ్యంకోసం, దేశరక్షణకోసం, ఇంత కష్టపడుతున్నారు. మనం వీరికిచేయగల సాయం ఏమిటి? ఎలా సహాయపడదాం" అని అనుకొన్నారు. సభ జయప్రదమయిందనటానికిఇంతకంటె ఏం గావాలి?

(6 ఎ. పేజీ తరువాయి)

నిస్పృహావాది అయినా, సమావేశం జయప్రదం కావాలని కోరుతున్నాడు.

గాంధీ-జిన్నాల సమావేశం విఫలమైతే -

గాంధీ-జిన్నాలిద్దరూ ఒడంబడిక కుదుర్చుకొనకపోతే కలిగే ఫలితమేమిటి? - "మన ఆశ ఇప్పుడు సఫలం కాలేదు; ఇవాళగాకపోతే, రేపైనా అవుతుంది. కార్యసిద్ధి వాయిదాపడిపోయింది" అనిగాదు దేశభక్తులు భావించేది. ఇదివరకే మన దేశభక్తులలో మనోబలాన్ని చెడగొట్టిన నిస్పృహ వాతావరణం మరింత తీవ్రమైపోతుంది. లీగర్లు హిందువుల్నిగురించి, హిందువులు లీగర్లను గురించి, యిక ఎప్పుడూ రెండవపక్షంవారు మన మాట వినరు అని అనుకుంటారు. రోజురోజుకూ మతపిచ్చి వారిలో ఎక్కువైపోతుంది. కాంగ్రెసు వాదులు, ఇక జిన్నాతో ఎప్పుడూ లాభం లేదురాబాబూ! అనుకొంటారు. ఎదటిపక్షాన్ని అర్థంచేసుకోలేని ఛాందసులుగా తయారవుతారు: మరింత నిస్పృహాయస్థితిలో వున్నామని తలుస్తారు. ఇద్దరూ కళ్ళు మూసుకొని, అంధకారంలో ప్రయాణంచేస్తారు.

గాంధీ - జిన్నాలు ఒడంబడిక కుదుర్చుకొనకపోతే, అనేక కారణాలవల్ల ప్రతిష్టంభన యిలాగే కొనసాగాలని వాంఛించే బ్రిటిష్ నిరంకుశోద్యోగులు, టోసుముఠా, హిందూ మహాసభ వాళ్లు మాత్రమే "బ్రతికి బయట పడ్డాంరా బాబూ!" అని తలుస్తారు.

ఒడంబడిక సఫలంకాకపోతే లక్షలాది భారతీయ ప్రజల కష్టాలు తీవ్రమౌతాయి. ప్రజల ఆహారాన్ని, నిత్యావసరాలను తిండి దొంగలు, అధికలాభాపేక్షపరులైన స్వార్థపరులు, దొంగిలించుతారు. ఇంకా లక్షలకొలది ప్రజలు ఆకలిమంటలతో, అంటువ్యాధులతో చనిపోతారు - కోట్లకొలది ప్రజలు శోకవేదనలతో కన్నీళ్ళు కార్చుతారు - కాని దేశభక్తులమయిన మనం నిస్పృహాయంగా చూస్తు చూస్తూ కూర్చుంటాం; లేదా మనకు తోచినంతవరకు వ్యక్తిగతంగా కొంత సేవ చేస్తాం, అంతే.

ఒడంబడిక కుదరకపోతే, యుద్ధంముగిసే వరకూ ప్రతిష్టంభన యిలాగే ఉంటుంది. ఇండియా ప్రపంచచరిత్రలో ఎలాంటి ప్రముఖ పాత్రనూ నిర్వహించలేదు. పైగా మనదేశం రాజకీయంగాను, ఆర్థికంగాను, నైతికంగాను, ముక్కముక్కలైపోతూంటే నిస్పృహాయంగా మనం చూస్తూ కూర్చోవలసివస్తుంది.

ఒడంబడిక కుదరకపోతే యుద్ధకాలంలో పాకిస్తాన్‌ప్రసక్తిగాని, జాతీయప్రభుత్వప్రసంగంగాని రాదు, అత్యంత నిస్పృహాయస్థితిలో బాధపడుతూ, నరకయాతనతో జీవితం కొనసాగించవలసివస్తుంది.

అందుచే, సంప్రదింపులు భగ్నం కాకూడదు. వారిద్దరూ ఒడంబడిక చేసుకుతీరాలి. ఈ మహదవకాశాన్ని దిగజారనీయకూడదు. సమావేశం భగ్నమవడం అనే మహాపదను, శక్తికొలది ప్రయత్నించి, ఏమైనాసరే, తప్పించ ప్రయత్నించాలి.

మన ప్రజానీకమందరికోసం మన నాయకులు ఒడంబడిక చేసికొనుటలో విఫలం కారాదు. విజయం లభించేవరకు వారు పదే పదే ప్రయత్నాలు జరపాలి.

★ మన రాజకీయాలు

రాజీ ప్రయత్నాలకు ★ వివిధపక్ష నాయకుల సానుభూతి

"గాంధీ - రాజాజీ ప్రణాళికను చారిత్రకదృష్టితోను, యదార్థపరిస్థితుల్నిబట్టి, పరిశీలిస్తే, అది దేశ విభజనకు దారితీయదు; ఇప్పటికంటె ఉన్నతమైన ఐక్యతకు దారి తీస్తుంది. ఆ ఐక్యతకు పునాది ఏర్పడుతుంది; ఐచ్ఛిక సహృద్భావం. ప్రపంచంలో ఎక్కడా భూగోళాన్నిబట్టి జాతులుఏర్పడవు; చరిత్రనుబట్టి ఏర్పడతాయి ఇప్పుడు మన దేశంలో ఉన్న కృత్రిమఐక్యతకు ఆధారం విదేశీ పరిపాలన. గాంధీ-రాజాజీ ప్రణాళికవల్ల వచ్చే ఐక్యతకుఆధారం హృదయాలమధ్య ఏర్పడు సహృద్భావం - ఇట్టి ఐక్యత సిద్ధించిననాడు, మనం మనదేశచరిత్రలో అపూర్వమైనమార్పు తీసుకు రాగల్గుతాం.... 19వ శతాబ్దంలో ప్రతిజాతి ప్రజలు స్వతంత్రంగా తమ తమ రాజ్యాంగాన్ని నిర్మించుకోవాలని తహతహలాడారు. ఏజాతిఅయినా రెండు జాతుల్ని తన పెత్తనం క్రిందికి తీసుకురావాలని ప్రయత్నించినపుడల్లా యుద్ధాలు సంప్రాప్తమయేవి. అయితే, చిన్న చిన్న రాజ్యాలన్నీకలిసి ఉన్నతమైన ఐక్యతకై పాటుపడ్డాయి. అట్టి ఐక్యతలో వ్యక్తి స్వాతంత్ర్యానికి కావలసినంత అవకాశం లభించింది.. ఈ విషయంలో సోవియట్ రష్యా ప్రపంచ రాజనీతిశాస్త్రానికొక మహోత్కృష్టమైన పాఠం నేర్పింది.... ఈ ప్రణాళికను ప్రతి కాంగ్రెసువాది బలపరచడమేకాకుండా, ఎక్కడవీలైతే అక్కడ సభలు - సమావేశాలు జరిపి, ప్రజలకు అందరి విషయాలన్నీ అర్థంఅయేలా చెప్పవలసిందని నేను సర్క్యులర్ పంపియున్నాను"

— ఎన్. వి. గడ్గిల్,
(మహారాష్ట్ర కాంగ్రెసుకమిటీ అధ్యక్షుడు)

"భారతదేశ చరిత్రను మనం జాగ్రత్తగా పరిశీలిస్తే, అనేక విభిన్నజాతుల ప్రజలు మొదటినుంచీ మన దేశంలో నివసిస్తూన్నట్లు స్పష్టం అవుతుంది. ఈ విభిన్నజాతులు తమకు పూర్తియైన స్వపరిపాలనాధికారం కావాలని నేడు కోరుతున్నారు. ఇది న్యాయమైన కోరిక. పాకిస్తాన్ అంటే యిదే. ఈ సమస్యనుగూర్చి నేను సాకల్యంగా చర్చించి, స్పష్టమైన ఒక నిర్ణయం తీసుకోడానికి పూర్తి ప్రయత్నాలు జరగడం మన జాతీయోద్యమానికంతకూ శుభసూచకం. ఎందువల్లనంటే, సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చాక యీ సమస్య వివరీతమైన అంతఃకలహాలకు దారితీసియుండేది. ఈప్రణాళిక అందరికీ సమానాధికారం యిస్తోంది. దీని పునాదిమీద ఐక్యత సాధించబడితే, అది జాతీయోద్యమానికంతకూ పెద్దబలం. మన జాతీయశక్తులలో పూర్వం ఎన్నడూ లేనంతటి ఐక్యత సిద్ధిసుంది. దేశం ముక్కచెక్కలు కాకుండా మనల నందరినీ కాపాడగలిగేదికూడా యిదే."

— గోపాలనారాయణ సాగ్జేనా
(సంయుక్త పరగణాల ప్రముఖ కాంగ్రెసు నాయకుడు)

"ముస్లింలీగ్ కౌన్సిల్‌లోను, లీగ్ వర్కింగ్‌కమిటీలోను, రాజాజీ ప్రణాళికను అనుకూలభావంతో చర్చిస్తారని నమ్ముతున్నాను. ఆ ప్రణాళిక పాకిస్తాన్ యొక్క మూలసూత్రాన్ని అంగీకరిస్తోంది. వెంటనే కాంగ్రెసు - లీగ్ ఒడంబడిక జరుగుతుందని నేను ఆశిస్తున్నాను ముస్లింప్రజలశ్రేయస్సు, దేశమంతటియొక్క శ్రేయస్సు, దానిపై ఆధారపడివుంది. చిన్నచిన్న మార్పులు, వివరాలు, అవసరమైతే సంప్రతింపులవల్ల అవి తీరుతాయి. రాజీకొరకు మీరు గావించే ప్రయత్నాలలో నాకు పూర్తి విశ్వాసం ఉంది."

— మౌలానా అబ్దుల్ హమీద్‌ఖాన్,
(అస్సాంరాష్ట్ర ముస్లింలీగ్ అధ్యక్షుడు)

"ఇట్టి విచ్ఛిన్నకులసభలోను (పార్లమెంటులో మన్‌స్టర్ ప్రభువు ఉపన్యసిస్తూ, రాజాజీప్రణాళిక ముస్లింలను సంతృప్తిపరచదని చెప్పినపుడు) ముస్లిములెవరూ పాటించరని నేను నమ్ముతున్నాను. హిందువులు యీ క్లిష్టపరిస్థితులలో స్వయంనిర్ణయసూత్రాన్ని అంగీకరించి, దాని ఫలితాలను స్వీకరించాలి. ఎందువల్లనంటే, మనం బ్రిటిష్ సామ్రాజ్యవాదంతో సల్పుతూన్న పోరాటానికి కూడా మూలం స్వయం నిర్ణయసూత్రమే."

—గోపీనాథ్ బార్డొలాయ్,
(అస్సాంరాష్ట్ర మాజీకాంగ్రెసు-ప్రధాని)

"రాజాజీ ప్రణాళికను ఆధారంగా చేసుకొని హిందూ - ముస్లిం సఖ్యత ద్వారా గాంధీజీ సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని సాధించదలచుకున్నారు. ఆయన ప్రారంభించిన ప్రయత్నంవల్ల ఎక్కువమంది బెంగాల్ కాంగ్రెసువాదులు, హిందువులు, హృదయపూర్వకంగా తమ ఆమోదాన్ని ప్రకటిస్తున్నారు. దేశంలో నేడు ఆవరించియున్న నిస్పృహతొలగి, స్వాతంత్ర్యమార్గంవైపు సాగిపోవడానికి యిదే చక్కని సాధనమని భావిస్తున్నారు. ఈ ప్రణాళికను ఆమోదించడం వల్ల బెంగాల్‌రాష్ట్రం అక్రమంగా ఛిన్నాభిన్నమైపోతుందని కిరణశంకరరాయి అనవసరమైన భయాన్ని వెలిబుచ్చుతున్నారు. అట్టి భయానికి ఎట్టి ఆధారంలేదు. రాజాజీ ప్రణాళికవల్ల హిందూ-ముస్లింల మధ్యనున్న అనుమానాలు అపనమ్మకాలు తొలగిపోయి, చక్కని ఐక్యత సిద్ధిస్తుందనే విషయాన్ని శ్రీ కిరణశంకరరాయి మరచిపోతున్నారు. ఈ ప్రణాళిక ప్రకారం, ఉభయపక్షాలకు గమ్యస్థానం సంపూర్ణ స్వాతంత్ర్యంఅనీ, వెంటనే భారతదేశ స్వాతంత్ర్యాన్ని బ్రిటిషు ప్రభుత్వం గుర్తించేటట్లు చేయడానికి, కలిసి ఆందోళన చేయడానికిదొక చక్కని సాధనమనీ, స్పష్టమవుతోంది. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సంపాదించేటందుకు, ఇట్టిప్రయత్నం ఇదివరలో ఎన్నడూ జరిగియుండలేదు.

— జె. సి. గుప్త, ఎం. ఎల్. ఏ.
(బెంగాల్‌రాష్ట్ర కాంగ్రెసు నాయకుల్లో ఒకరు)

"గాంధీజీ తన సహకారహస్తాన్ని ముస్లింలీగ్‌వైపు, జిన్నాగారివైపు, చాచడం శుభసూచన. రాజాజీ ప్రణాళిక ముస్లింప్రజల కోర్కెను పూర్తిగా సఫలీకృతం చేయనప్పటికీ, కాంగ్రెసు—లీగ్ ఐక్యతకు అదొక గొప్ప ప్రయత్నం అని నిస్సందేహంగా అంగీకరించాలి."

— మౌల్వీ రహిముద్దీన్ అహమ్మద్
(బెంగాల్‌రాష్ట్ర ముస్లింలీగ్ సంయుక్త కార్యదర్శి)

"కాంగ్రెసు - లీగ్ ఒడంబడికకు రాజాజీ గావించిన సూచనలు 10 కోట్లమంది ముస్లిం ప్రజలు వాంఛించే స్వయంనిర్ణయహక్కును స్పష్టమైన భాషలో గుర్తిస్తున్నాయి. నేనా ప్రణాళికను హృదయపూర్వకంగా ఆమోదిస్తున్నాను.

"దేశంలో ఎక్కడ చూచినా పేదరికం, ఆకలిజ్వాలలు మిన్నుముట్టుతున్నాయి. దేశనాయకులందరు కలిసి, రాజకీయ ప్రతిష్టంభనను అంతంచేయడానికి సరియైనమార్గం ఆలోచించవలసియుంది. ప్రతిష్టంభన అంతమయిననాడే మన దేశాన్ని నేడెదుర్కొనె ఆర్థిక సమస్యలను పరిష్కరించడం, సాధ్యమవుతుంది. భారత జాతీయవాంఛను అమెరీ తృణీకరించినప్పటికి, మనం నిస్పృహ చెందనవసరంలేదు. కాంగ్రెసువాదులు, ముస్లింలీగర్లు కలిస్తే, తాత్కాలిక జాతీయ ప్రభుత్వాన్ని తప్పక గుంజుకొనగల్గుతాం."

— మహమ్మద్ యూసఫ్,
(కొత్తగా ఎన్నుకోబడిన ఒరిస్సా ఎం. ఎల్. ఏ.; ముస్లింలీగ్ సపోర్టరు.)

"హిందూ - ముస్లిం సఖ్యతకై రాజాజీ గావించిన సూచనలు హిందూ - ముస్లిం సమస్యా పరిష్కారానికి చక్కని మార్గం చూపుతున్నాయి. చర్చనీయమైన అంశాలు ఇంకా యెన్నో ఉన్నమాట వాస్తవమే. ముఖ్యమైన వివరాలలో మార్పులు కొన్ని చేయవలసివుంది. కాని, ఆ ప్రణాళిక సదుద్దేశంతోను, చిత్తశుద్ధితోను చేయబడింది. ఒకరి దృక్పథాన్ని మరొకరు యింకా సమగ్రంగా అర్థంచేసుకోడానికి అది యెంతైనా తోడ్పడుతుంది. ఏ స్వయంనిర్ణయహక్కు ముస్లిములచే ఒక మతసిద్ధాంతంగా పరిగణింపబడుతూందో, ఏ స్వయంనిర్ణయహక్కు ముస్లింప్రజల విజ్ఞానాభివృద్ధికి అత్యవసరమైన సాధనంగా పరిగణించబడుతూందో, ఆ స్వయంనిర్ణయహక్కును యిప్పుడు అంగీకరించడం అభివృద్ధికరమైన పోకడ."

— మహమ్మద్ షరీఫ్,
(మైసూరు సంస్థాన ముస్లింలీగ్ అధ్యక్షుడు.)

"గాంధీజీ, జిన్నా లిరువురు హిందూ-ముస్లిం సమస్యను పరిష్కరించడానికి త్వరలోనే సమావేశం కానున్నారు. వారిప్రయత్నాన్ని ప్రజలంతా బలపరచడం అవసరం. ప్రతిష్టంభనను అంతంచేసి, దేశాన్ని నేడెదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించడానికి వారు కృతనిశ్చయులై యున్నారు అల్పసంఖ్యాకులుగావున్న [illegible] లకు స్వయంనిర్ణయాధికారాన్ని యిచ్చి, తద్వారా 40 [illegible] మంది భారతీయులలో అభేద్యమైన ఐక్యతను [illegible] నాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి అధికారాన్ని [illegible] సులభంగా లాక్కొనగల్గుతాము. ప్రపంచంలో ఎవరూ [illegible] అడ్డుపెట్టలేరు."

— అల్లా పి చైప్,
(మద్రాసు రాష్ట్రముస్లింలీగ్ మాజీ అధ్యక్షుడు)

"కాంగ్రెసు ముస్లింలీగ్‌ల మధ్య రాజీ జరిగి, గాంధీ - జిన్నా లిద్దరూ ఐక్యకంఠంతో అధికారాన్ని హస్తగతం చేయవలసిందని డిమాండుచేస్తే, బ్రిటిష్‌ప్రభుత్వం లొంగక తప్పదు. దాని మొండిపైఖరికి శక్తి చెప్పడానికి మార్గం యిదే."

— డాక్టర్ సుబ్బరాయన్,
(మాజీ మద్రాసు కాంగ్రెసు మంత్రి)

"గాంధీజీ, జిన్నాగారలలో సంపూర్ణమైన విశ్వాసం ఉంది వారికి ప్రస్తుత దేశపరిస్థితులు పూర్తిగా తెలుసు. వారిద్దరికి నేడు లభించిన మహదవకాశాన్ని జారవిడువరు. హిందూ-ముస్లిం సమస్య నేడు పరిష్కారం కాకపోతే, 50 సంవత్సరాల వరకు మన దేశంగతి యిలాగే ఉంటుంది. ఈవిషయాన్ని వారిద్దరూ గ్రహించారని నాగట్టినమ్మకం. యుద్ధం పూర్తికాకముందే భారతీయులు అధికారాన్ని గుంజుకోవలసియుంది. అలా జరిగితేనే, యుద్ధానంతరం సంపూర్ణ స్వాతంత్ర్య సంపాదనకు రాయబారాలు కొనసాగించ గల్గుతాం.... కాంగ్రెసు - ముస్లిం లీగ్‌ల మధ్య ఒడంబడిక జయప్రదమైతే, ముస్లింలీగ్ తప్పకుండా బ్రిటిష్ ప్రభుత్వాన్ని, నిర్బంధంలోవున్న కాంగ్రెసు నాయకులందరినీ, విడుదల చేయవలసిందని డిమాండ్‌చేస్తుంది."

— యమీన్‌ఖాన్
(కేంద్రశాసనసభలో ముస్లింలీగ్ పార్టీ కార్యదర్శి)

బీహార్‌లో కలరా నివారణకు అఖిలపక్షకమిటీ

ఉత్తరబీహార్‌లో కలరావల్ల యిప్పటికి దాదాపు 60 వేలమందివరకూ మరణించారు. ఇంకా అనేకవేలమంది యీ వ్యాధితో బాధపడుతున్నారు. తమ కళ్ళయెదుట కోటి ప్రజలు యిలా వడిలవలె రాలిపోతూంటే, వివిధపార్టీలకు చెందిన బీహార్ ప్రజానాయకులు గోళ్ళుగిల్లుకుంటూ కూర్చోలేదు. వాదోపవాదాలతో కాలం వృధాచేయదలచుకోలేదు. ప్రజలకు సహాయంచేయడం ప్రభుత్వంతో చేతులు కలపడమేమోనను తప్పుడువంధాలో పడలేదు. బీహారు మాజీ ఫైనాన్సుమంత్రి శ్రీ అనుగ్రహ నారాయణసిన్హా (కాంగ్రెసు) యొక్క విజ్ఞప్తి ననుసరించి, రాష్ట్రంలోఉన్న ప్రధాన రాజకీయపార్టీల ప్రతినిధులు, రాజకీయేతర సంస్థల ప్రతినిధులు కలరా నివారణకు మార్గాలు వెతకడానికి యీ నెల 13వ తేదిని పాట్నాలో సమావేశమయారు. కాంగ్రెసు, ముస్లింలీగు, కమ్యూనిస్టుపార్టీ, కిసాన్‌సభ, హిందూమహాసభ, ఆర్యసమాజ్ మొదలైన సంస్థల తరఫున ప్రతినిధులువచ్చి చర్చలలో పాల్గొన్నారు. వివిధ జిల్లాలో పనిచేస్తున్న వీరు తమతమ ప్రాంతాలలో పరిస్థితులెలా వున్నాయో వివరిస్తూ రిపోర్టులిచ్చారు. మాజీకాంగ్రెసు ప్రధాని శ్రీకృష్ణసిన్హా, కాలయాపన జరగకుండా అంతా కలిసి గట్టిప్రయత్నం చేయాలని సభలో హెచ్చరించారు. ఈ క్రింది కార్యవర్గంతో గూడిన ఒకకమిటీని ప్రతినిధులెన్నుకున్నారు.

అధ్యక్షులు: డాక్టరు రాజేంద్రప్రసాద్ (జైల్లోవున్నారు) తాత్కాలికాధ్యక్షులు: శ్రీ కృష్ణసిన్హా; కార్యదర్శి అనుగ్రహనారాయణసిన్హా; సంయుక్త కార్యదర్శులు: వింధ్యేశ్వర ప్రసాద్, జఫర్ మియా; ఉపాధ్యక్షులు: నవలకిశోరప్రసాద్, స్వామిసహజానందసరస్వతి, సయ్యద్ బదరుద్దీన్ అహమ్మద్, బిపిన్ బిహారివర్మ.

డాక్టరు రాజేంద్రప్రసాద్ మొదలైన కాంగ్రెసు నాయకుల్ని విడుదలచేయవలసిందని కోరుతూ ఒక తీర్మానం, రాష్ట్రమంతటా చౌకదిబోలు తెరవవలసిందని కోరుతూ ఒక తీర్మానం, సభలో ఆమోదింపబడ్డాయి.

అనవసరమైన అపోహలకు తావులేదు

కొత్తధాన్య సేకరణ ఉత్తరువుయొక్క వివరణ

నండూరి ప్రసాదరావు

ఇటీవలం మద్రాసు ప్రభుత్వం జారీచేసిన ఆహార ధాన్యాల సేకరణపు ఉత్తర్వును గురించి వివరాలు తెలియక, కొంతమంది రైతులు అనవసరపు భయాలకు లోనౌతున్నట్లు, విపరీత వ్యాఖ్యానాలు చేస్తున్నట్లు తెలుస్తున్నది. కాబట్టి, యీ ఆర్డరును గూర్చి వివరంగా తెలుసుకొని, యిందలి లోపములను సవరించుటకు రైతులు ప్రయత్నించవలసిన అవసరం వున్నది.

ఆర్డరులోని విశేషాలు

సెక్షను 3(బి):— పంటయావత్తూ ప్రభుత్వ అధీనములోనికిక్రింద వుండును. (సి) రైతు తన కుటుంబపోషణకూ, (అనుభోజనము పెట్టు జీతగాళ్ళ పోషణతోసహా) వ్యవసాయ ఖర్చులకూ, ప్రభుత్వం నిర్ణయించే రేట్ల ప్రకారం వుంచుకొనవచ్చును. విత్తనముల కవసరమైన ధాన్యాన్నికూడా వుంచుకొనవచ్చును. మిగిలిన ధాన్యాన్ని ప్రభుత్వానికి గాని, ప్రభుత్వం నియమించినవారికిగాని, అమ్మాలి.

సెక్షన్ 4:—గ్రెయిన్ పర్చేజింగు ఆఫీసరు అనుమతిలేనిదే, పంటను కళ్ళంనుండి కదల్చకూడదు.

సెక్షన్ 5:— ఉత్తరువులేకుండా ఒక గ్రామమునుండి మరొక గ్రామానికి ధాన్యాన్ని తీసుకుపోకూడదు. అయితే, పొలం ఒక వూళ్ళోవుండి ధాన్యపుకొట్లు మరొకవూళ్లో వుంటే, ఇట్టి అనుమతితో నిమిత్తంలేకుండా తీసుకుపోవచ్చును.

సెక్షన్ 6:—ప్రభుత్వానికి అమ్మవలసిన భాగాన్ని ప్రభుత్వం తీసుకొనిపోయేవరకూ పండిన పంటను యావత్తూ రైతు తన స్వాధీనంలో భద్రంగా వుంచాలి. అయితే, తన ఖర్చులకై వదలబడిన భాగాన్ని మాత్రం రైతు తీసుకుంటూ వుండవచ్చును.

సెక్షన్ 7:— ప్రభుత్వం తీసుకున్న ధాన్యానికి, ప్రభుత్వంచే నిర్ణయింపబడే ధరల ప్రకారం డబ్బు యివ్వబడును.

సెక్షన్ 8:—గ్రెయిన్ పర్చేజింగు ఆఫీసరుకి, ఆయనచే అధికారం పొందినవారికి తప్ప మరెవరికీ ధాన్యాన్ని అమ్మకూడదు. బేరం యివ్వకూడదు.

సెక్షన్ 9:— ఈ ఉత్తర్వు నుల్లంఘిస్తే శిక్షగాక, అట్టి ధాన్యాన్ని ప్రభుత్వంస్వాధీనం చేసుకోవచ్చు.

ఇవీ ఆర్డరులోవున్న ముఖ్య విషయాలు. ఆర్డరు అమలుపరచటంలో ఎలావుంటుందో నని వూహాగానంచేసి, విపరీతార్థాలుతీసి, రైతులను అనవసరంగా కల్లోలపరచే దానికన్న, యీ ఆర్డరును మలబారులో అమలు జరుపుటకుగాను చేయబడ్డ రెగ్యులేషన్సును మనం చూడటం అవసరం.

1. రైతు పంటనుకోతకోయుటకుముందు గ్రామాధికారికి వారంరోజుల నోటీసు నియ్యాలి. అయితే, వర్షము మొదలైనవాటి వల్ల పంటచెడిపోయే అసాధారణ పరిస్థితులు యేర్పడ్డప్పుడు, ముందు కోతకోసి వెంటనే గ్రామాధికారికి తెలియచేయవచ్చు.

2. కోతంపిమ్మట అవసరమయితే ధాన్య రూపేణా కూలి యిచ్చివేసి, తుప్పంమార్చి, మిగతాయావత్తు ధాన్యాన్ని రైతు భద్ర పర్చాలి.

3. జమీందారుకుగాని, తనందారుకుగాని, చెల్లించవలసిన శిస్తులను చెల్లించి రశీదు పుచ్చుకోవాలి.

4. తనకు వచ్చినధాన్యంలో ప్రభుత్వానికి అమ్మవలసిన ధాన్యం జమీందారుగాని, తనందారుగాని భద్రపర్చాలి.

5. ప్రభుత్వానికి ధాన్యాన్ని అమ్మునపుడు బాగుచేసి, ఆరబెట్టి యివ్వాలి.

6. విత్తనాలక్రింద వుంచుకున్న ధాన్యాన్ని అందుకొరకే వుపయోగించాలి. అలా ఉపయోగించనిపక్షాన, ప్రభుత్వానికి అమ్మాలి.

7. తన కుటుంబపోషణకుగాను వుంచుకున్న ధాన్యాన్ని తన రేషను క్రింద యివ్వబడినట్లుగా భావించి, రేషనింగుపద్ధతి ప్రకారమే వుపయోగించుకోవాలి.

8. కోతకాగానే తాలూకా కొనుగోలు ఆఫీసరుగాని, ఆతనిచే నియోగింపబడిన అధికారిగాని, పంట అంచనాను రైతుకు తెలియ చేయును. అది సరికాదని తోచినచో, తాలూకా కొనుగోలుఆఫీసరుకు రైతు అప్పీలు చేసుకోవాలి. ఆతని నిర్ణయము కూడా సరిగా నిచో, జిల్లాకొనుగోలు ఆఫీసరుకు అప్పీలు చేసుకోవాలి. ఆతని నిర్ణయం ఖాయం. ఈ అంచనానుబట్టి ప్రభుత్వానికి అమ్మవలసిన ధాన్యం మొత్తం నిర్ణయించబడును.

9. ధాన్యాన్ని కొనటానికి యేర్పాటుచేయబడిన వ్యాపారి సంఘము, లేక దేశము (గ్రామవిశేషాలు) లయొక్క డిపోలలో నిల్వ చేయాలి.

10. మళ్ళీ పంటలు వచ్చేవరకు ఆ సంఘము, లేక దేశమునకు సరిపోయిన ధాన్యాన్ని నిల్వచేయుటకు ఆయా సంఘము, లేక దేశములలో వ్యాపారి డిపోలను యేర్పాటు చేయాలి.

11. ఈ డిపోలలో నిల్వచేయబడ్డ ధాన్యానికి వ్యాపారి స్టాకు లిస్టులను వుంచాలి.

12. రేషన్ కార్డులున్నవారికి ఈడిపోలలో ధాన్యం అమ్మబడును.

ఈ ఆర్డరును విమర్శచేసే ముందు దీనిని ప్యాన్ చేయుటకు గల అవసరాలను గుర్తించాలి. మద్రాసురాష్ట్రం ఆహారధాన్యాల విషయంలో లోటుప్రాంతం. యుద్ధానికి పూర్వం బర్మా, సయాంల నుండి 4 లక్షల టన్నుల ధాన్యం దిగుమతి అయ్యేది. కాని యిప్పుడు ఆ దిగుమతులు ఆగిపోయినాయి. అందుచే, రాష్ట్రంలో పండేపంటలను సక్రమంగా పంపిణీ చేసి యింకా లోటు అయ్యే ధాన్యాన్ని సి. పి. మున్నగు ప్రాంతాలనుండి దిగుమతి చేసుకోవలసిన అవసరం వుంది. యుద్ధం ప్రారంభం కాగానే ఇంగ్లాండు మొదలగు దేశాలలో సంపూర్ణమైన రేషనింగును అవలంబించడం వల్లనూ, రెగ్యులర్ దిగుమతులకు యేర్పాట్లు గావించడంవల్లనూ, అచ్చటి సాంఘిక జీవనంలో ఎలాంటి తీవ్రమైన ఒడుదుడుకులూ రాలేదు. మనదేశంలోకూడా జాతీయప్రభుత్వం వుంటే, తప్పక సంపూర్ణమైనఆహారసమస్యా పరిష్కార విధానాన్ని అవలంబించియుండేది. అందుచే రాష్ట్రంలో పండిన పంటను సక్రమ పద్ధతులపై పంపిణీ చేయుట ఎంతైనా అవసరము. అందుకై రైతులవద్ద వారికి సరిపోగా మిగిలిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొని, లోటుప్రాంతాలకు పంపాలి. ఇందుకై మద్రాసు ప్రభుత్వం యీ రెండు సంవత్సరాలనుండి పుడ్ (గ్రెయిన్స్) కంట్రోలు ఆర్డరు ననుసరించి పని చేసింది. కాని, ఆహారసమస్యా పరిష్కారానికి కీలకస్థానంలోవున్న రైతులకిచ్చే ధరల విషయంలోనూ, వ్యవసాయ వస్తువుల సప్లయిల విషయములోనూ సంతృప్తికరమైన పద్ధతిలేకపోవుటచే, ప్రభుత్వ ధాన్య సేకరణవిధానికి రైతులతోడ్పడలేదు. ప్రజలయొక్కగాని, ప్రజా ఆహార కమిటీలు, ప్రజాసంస్థలు మున్నగువాటియొక్కగాని, సహాయాన్ని తీసుకోకుండా, ప్రభుత్వం తనప్లాను నమలు పర్చుటకై పూర్తిగా దొంగవ్యాపారులూ, ఫ్యాక్టరీ యజమానులపైన ఆధారపడింది. ఫలితం ధాన్యసేకరణ చాలా కుంటుపడ్డది. కనుకనే మలబారు, విశాఖపట్నం జిల్లాలలో పరిస్థితులు చాలా విషమరూపం దాల్చటం, ఇందువల్ల ప్రభుత్వం స్వయంగా ఉన్న మిగులుధాన్యాన్నిఅంతటినీకొని, లోటుప్రాంతాలకు సప్లయిచేయవలసిన ఆగత్యం మరింత ఏర్పడింది. అందువల్లనే యిప్పటి ఈఆర్డరు చేయవలసివచ్చింది. ప్రభుత్వపు ఈస్కీమువల్ల దొంగవ్యాపారము పూర్తిగా అరికట్టబడుతుంది. ప్రజలందరకు కంట్రోలురేట్లకు ధాన్యం లభిస్తాయి. కాబట్టి, దీనిలోవున్న ప్రధానలోపాలను పోగొట్టుటకు ప్రభుత్వముపైన వత్తిడిచేస్తూ, స్కీమును జయప్రదంచేయటానికి రైతులుపూనుకోవాలి.

దీని లోపాలేమిటి?

మన సూచనలేమిటి?

1. ప్రభుత్వపు కొనుగోలు ఆఫీసర్లు వచ్చేవరకూ ధాన్యమును రైతు భద్రపర్చాలి. పంట పండగనే రైతులు వ్యవసాయ ఖర్చులకూ, శిస్తులకూ, కొంత ధాన్యాన్ని అమ్ముకొంటారు. ప్రభుత్వ ఆర్డరులో రైతులు అట్లు అమ్ముకునే వీలులేదు. రైతులు తాము ధాన్యము అమ్ముతామని తెలియచేయగానే, వారికి అట్టి వీలు కలుగజేయాలి.

2. పంట ఎంతపండినదీ చేనుమీదే అంచనా వేస్తారుకదా: అటువంటప్పుడు రైతు కళ్ళములో నుంచి ధాన్యమును పర్మిషన్ లేనిదే కదల్చకూడదన్న క్లాజు యెందుకు? ఈ ఆర్డరును మలబారులో అమలుజరుపడానికి చేసిన రెగ్యులేషన్లలోకూడా ఈ క్లాజు లేదు. కాబట్టి రైతులను అనవసరముగా కలవర పెట్టకుండుటకుగాను ఈ క్లాజును (4) రద్దు చేయాలి.

3. రైతుకుటుంబ ఖర్చులను, వ్యవసాయ ఖర్చులను, నిర్ణయించే అధికారము ధాన్యపు కొనుగోలు ఆఫీసర్లచేతిలో పెట్టి, రైతును అనవసర యిబ్బందులకు గురిచేయరాదు. ప్రభుత్వమే యీ కర్షానికి మూడు బస్తాలు వ్యవసాయపుఖర్చులు: కుటుంబ ఖర్చులకు పెద్దవానికి 7 బస్తాలు, పిల్లలకు ౪ బస్తాలు చొప్పున మినహాయించాలి.

4. గ్రామావసరాలకు సరిపడ్డ ధాన్యాన్ని ఆగ్రామములోనే నిల్వచేసి, వీరలకు సంవత్సరము పొడవునా కంట్రోలు ధరలకు అంద జేయాలి.

5. ధాన్యపు ధరల నిర్ణయము సివిల్ సప్లయికమీషనరుకువదలివేయబడింది. పంచితోగాని, ఫ్యాక్టరీకి ధాన్యాన్నిచేర్చే బాధ్యతగాని, రైతుకు సంబంధములేకుండా పురివద్ద వడ్లబస్తాకు రు. 11 లు ధర ప్రభుత్వమే నిర్ణయించాలి.

6. ధాన్య సేకరణ జయప్రదం కావాలంటే ప్రజా సహకారము అవసరము. కాని ప్రభుత్వము దీనినిగుర్తించుటలేదు. ప్రభుత్వం ఈ లోటును సరిచేసుకోవాలి. ఈస్కీమును జయప్రదముచేయుటకు ప్రతి గ్రామంలోను, గ్రామమున్సిఫ్, గ్రామ పంచాయితీబోర్డువున్నచోట్ల దాని ప్రెసిడెంటు, ఒకరైతుసంఘ ప్రతినిధి- యిలా ముగ్గురుతో కూడిన ఒక కమిటీని యేర్పాటుచేయాలి. ఈ కమిటీ సూచనలను, సలహాలను ధాన్యపు కొనుగోలు అధికార్లు తీసుకోవాలి.

ప్రభుత్వము ఈపైసూచనలనుఅంగీకరించి, స్కీమును జయప్రదముచేయుటకు రైతుల హృదయపూర్వక సహకారమును సంపాదించాలి. ఈస్కీమును ప్రభుత్వము అమలు పరచేటప్పుడు ఈ పై యిబ్బందులు రాకుండుటకు, వీటిని తొలగించుకోటానికి రైతులు యిప్పటినుండే తమ రైతుసంఘాలద్వారా ఐక్య కంఠముతో ఆందోళన గావించాలి.

రిపోర్టు లెలా ఉండాలి?

"ప్రజాశక్తి" విలేఖరులుపంపే అనేక రిపోర్టులలో కేవలం తీర్మానాలు, ఉపన్యాసకుల పేర్లు, ఉపన్యాస సారాంశం, మాత్రం వ్రాసి పంపుతున్నారు. వివిధపార్టీల దేశభక్తులు (కాంగ్రెసువాదులు, ముస్లింలీగర్లు, ముస్లిం ప్రముఖులు, ఏపార్టీకి చెందనివారు) ఆయా సభలలో ఏమని మాట్లాడారో, ఏమని సందేశాలు పంపించారో, రాజకీయరంగంలో వారి స్థానం ఏమో, కూడా వ్రాసిపంపితే, రిపోర్టులు సమగ్రంగా ఉంటాయి.

నైజాం విలేఖరులు తాముపంపే వార్తలలో ఉర్దూ శబ్దాలకు బదులు తెలుగు శబ్దాలుగాని, లేదా ఇంగ్లీషు శబ్దాలుగాని, బ్రాకెట్లలో ఉపయోగించ వలసిందనికోరుతున్నాము. తేదీలు రాసేటప్పుడు ఇంగ్లీషు తేదీలనే రాయాలని ప్రార్థన.

— సంపాదకవర్గం.

ప్రజాశక్తి చందావివరాలు

సంవత్సరం చందా	5—0—0
అర్ధసంవత్సరం చందా	2—8—0
మూడునెలల చందా	1—4—0

Printed and Published by Katragadda Rajagopala Rao at Prajasakti Press, Governorpet - Bezwada.

END OF ISSUE